

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 20, జూన్ 2025 | 16 పేజీలు



## చెరువు శిఖం భూమి దర్జాగా

# కబ్జా

- కబ్జాదారుల చెరలో ఉప్పల నరసయ్య చెరువు..
- చెరువు మత్తడిని సైతం ఆక్రమణ...?
- మత్తడిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్...?
- ఆక్రమణదారులపై తహశీల్దార్ విచారణ షురూ...
- శిఖం భూమిలో వెలిసిన బోర్లు,విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్...?
- కరెంటు క్రైమ్ కథల గుట్టు విద్యుత్ శాఖ తేల్చేనా...

2 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త : మంగపేట మండలంలోని బోర్ నర్సాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న ఉప్పల నరసయ్య చెరువు శిఖం భూములు కబ్జాదారుల కోరల్లో చిక్కింది.ఉప్పల నరసయ్య చెరువులో సుమారు 28 ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించారని సమాచారం.దశాబ్దాలకాలంగా చరబట్టి రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని పట్టాలుపొంది బ్యాంకు రుణాలుసైతం తీసు తీసుకున్నారని ఆరోపణలో ఉన్నాయి.చెరువు శిఖం భూములు సుమారు 25 ఎకరాల 20 గుంటల విస్తీర్ణం కలిగి 7.80 మిలియన్ క్యూబిక్ ఫీట్స్ నీటి నిలువ సామర్థం ఉండి, ఈ చెరువు ఆయకట్టు కింద సుమారు 50 ఎకరాలకు సాగునీరు అందించే సామర్థం ఉన్న ఈ ఉప్పల నరసయ్య చెరువు వర్షాకాలం కూడా నీళ్లు లేక వెలవెల పోతుందంటే.. శిఖం భూములను చెర పట్టిన కబ్జాదారులు ఎంత కర్కశంగా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనిపిస్తోంది.





## సంస్కరణల వైపు..

# అడుగులు




- ఉత్తర్వులు జారీ చేసిన ఎన్నికల సంఘం
- కొనసాగుతున్న గుర్తింపు ప్రక్రియ
- ఈనెల 23 లోపు బిఎల్ఓ లకు గుర్తింపు కార్డులు
- 100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు
- యువకులంతా ఓటు హక్కు వినియోగించుకునేలా కార్యాచరణ

మహబుబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త : ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యక దేశం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వాలు ఏర్పడతాయి. సమర్థవంతమైన పాలన అందించకపోతే ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలలో ప్రజలు సంక్షేమానికి కృషిచేసే పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తారు. ప్రజల విశ్వాసం ఉన్నంతవరకే రాజకీయ పక్షాలు అధికారంలో ఉంటాయి. ప్రజల నుండి వ్యతిరేకత వచ్చిన తర్వాత గద్దె దిగటం ఖాయం. 2లో




## భూసమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా







16లో



# చెరువు శిఖం భూమి దర్జాగా కబ్జా...



## కబ్జాదారుల చెరలో ఉప్పల నరసయ్య చెరువు..
## చెరువు మత్తడిని సైతం ఆక్రమణ...?
## మత్తడిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్...?
## ఆక్రమణదారులపై తహసీల్దార్ విచారణ షురూ...
## శిఖం భూమిలో వెలిసిన బోర్లు,విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్...?
## కరెంటు క్రైమ్ కథల గుట్టు విద్యుత్ శాఖ తేల్చేనా...

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త :** మంగపేట మండలంలోని బోర్ నర్సాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న ఉప్పల నరసయ్య చెరువు శిఖం భూములు కబ్జాదారుల కోరల్లో చిక్కింది.ఉప్పల నరసయ్య చెరువులో సుమారు 28 ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించారని సమాచారం.దశాబ్దాలకాలంగా చరబట్టి రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని పట్టాలుపొంది బ్యాంకు రుణాలుసైతం తీసు తీసుకున్నారని ఆరోపణలో ఉన్నాయి.చెరువు శిఖం భూములు సుమారు 25 ఎకరాల 20 గుంటల విస్తీర్ణం కలిగి 7.80 మిలియన్ క్యూబిక్ ఫీట్స్ నీటి నిలువ సామర్థం ఉండి, ఈ చెరువు ఆయకట్టు కింద సుమారు 50 ఎకరాలకు సాగునీరు అందించే సామర్థం ఉన్న ఈ ఉప్పల నరసయ్య చెరువు వర్షాకాలం కూడా నీళ్ల లేక వెలవెల పోతుందంటే.. శిఖం భూములను చెర పట్టిన కబ్జాదారులు ఎంత కర్కశంగా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనిపిస్తోంది.శిఖం భూముల ఆక్రమణలో ఓ కబ్జాదారు సుమారు 20 గుంటల విస్తీర్ణంలో ఏకంగా ఆరు వ్యవసాయ బోర్లు వేసి చెరువు ఆయకట్టు కింది ఉన్న రైతులకు రోజుకి 1000 రూపాయల చొప్పున నీరు అమ్ముకుంటున్నట్టు అనేక ఆరోపణలు ఉన్నాయి.గత్యంతరం లేని పక్షంలో ఆయకట్టు రైతులు గత కొన్ని సంవత్సరాలుగా మూగ రోదన చేస్తున్నారు.ఆయకట్టు కింది రైతులు చెరువు ముందు ఆందోళనకు దిగడంతో మండల వ్యాప్తంగా ఈ అంశం పెనుదుమారం లేపింది. కబ్జాదారుల గుండెల్లో వణుకు పుట్టించింది. రెవిన్యూ అధికార యంత్రాంగం ఉప్పల నరసయ్య చెరువులో కబ్జాకు గురైన శిఖం భూముల గుట్టు విప్పే పనిలో ఉందని సమాచారం.

### శిఖం భూమిని ఆక్రమించి దర్జాగా బోర్లు..
### చెరువు మత్తడిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్...?

ఆదర్శ రైతుగా అందలం ఎక్కిన శిఖం భూమి కబ్జాదారు అక్రమాలు అన్ని ఇన్ని కావు. ఉప్పల నరసయ్య చెరువు శిఖం భూమిని ఆక్రమించి దర్జాగా 6 వ్యవసాయ బోర్లు వేసి చెరువు మత్తడిలో విద్యుత్ ట్రాన్సూర్మర్ నెలకొల్పిన వైనం విస్మయానికి గురిచేస్తుంది. ఉప్పల నరసయ్య చెరువు మత్తడిలో విద్యుత్ శాఖ అధికారులు ఏ ప్రాతిపదికన చెరువు మత్తడిలో విద్యుత్ ట్రాన్సూర్మర్ నెలకొల్పి సుమారు 20 గుంటల భూమిలో ఉన్న 6 మోటార్లకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఎలా ఇచ్చారనే గుట్టు విడాల్సి ఉంది. శిఖం భూమి ఆక్రమణలో బోర్లు అక్రమంగా వేసి అక్రమ విద్యుత్ కనెక్షన్ ఇచ్చినట్టు వినపడుతోంది.విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం మత్తడిలో విద్యుత్ ట్రాన్సూర్మర్ ఏర్పాటుకు సంబంధించి ఘటనపై విచారణ చేపట్టాలని ఆయకట్టు కింది రైతులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు నోరు విప్పితేకాని శిఖం భూములలో నెలకొల్పిన విద్యుత్ ట్రాన్సూర్మర్ క్రైమ్ కట్టు కథల గుట్టు విడుతాయని రైతులంటున్నారు.

### కబ్జాదారుల చెర నుండి శిఖం భూములు విడిపించండి..

బోరు నర్సాపురం గ్రామ శివారులోని ఉప్పలనర్సయ్య చెరువు శిఖం ఆక్రమణకు గురై నీరు అందడం లేదు. ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు అందరం కలిసి నిరసన వ్యక్తం చేశాము.చెరువు శిఖం ఆక్రమణకు గురికావడం వల్ల సాగునీటి సామర్థం తగ్గిపోయి ఏటా ఆయ కట్టు పరిధిలోని వరిపైర్లు ఎండి పోతున్నాయి.ఆ క్రమంలో చెరువు శిఖం భూమిని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వ్యవసాయ బోర్లు కలిగి ఉన్న కబ్జాదారు ఒక్కొక్క రోజుకి వెయ్యి రూపాయలకు పైగా వ్యవసాయ బోర్ నుండి వచ్చిన నీటికి కిరాయి వసూలు చేస్తున్నారు.రెవెన్యూ అధికారులు స్పందించి చెరువు శిఖానికి సరిహద్దులు ఏర్పాటు చెయ్యాలి.



**బిల్లటి నరేష్, రైతు.**

### చెరువు నిండే సమయంలో తూముల గేట్లు తీసేస్తున్నారు.

రైతు చెరువు శిఖం ఆక్రమణతో ఖరీఫ్ సాగు సమయంలో తీవ్ర ఇబ్బంది నెలకొంది.ఆక్రమణదారులు చెరువు నిండే సమయంలో తూముల గేట్లు తీయడంతో వరదనీరంతా గోదావరి పాలవుతుంది.ఈ విషయమై రెవెన్యూ, ఐబీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేశాం. ఇప్పటికైనా స్పందించి చెరువు శిఖం ఆక్రమణ దారులైన రైతులపై చర్యలు తీసుకోకుంటే రెవెన్యూ, ఐబీ కార్యాలయాలు ముట్టడి చేస్తాం.



**దంతనపల్లి కిష్టయ్య**

### ఉప్పల నరసయ్య చెరువు శిఖంభూమి ఆక్రమణ వాస్తవమే..

ఉప్పల నరసయ్య చెరువులో శిఖం భూములను ఆక్రమించిన విషయం వాస్తవమే.చెరువు కింద ఆయకట్టు సాగు రైతులకి నీరు సకాలంలో అందడం లేదు.గత పది సంవత్సరాల క్రితమే ఈ శిఖం భూములు ఆక్రమణ చేసారు.ప్రతి ఏట ఆయకట్టు రైతులు సాగు నీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చెరువు శిఖం భూములలో బోర్లు,ట్రాన్స్ ఫార్మర్ గతంలోనే వెలిశాయి.శిఖం భూములు కబ్జా గురైన విషయం రెవిన్యూ శాఖ అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్లు రైతులు తెలిపారు.ఈ ఆక్రమణపై ఉన్నతాధికారులకు తెలియపరచడం జరిగింది.

**వలీమ్ మహ్మద్ ఏఈ ఇరిగేషన్...**

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి
## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టిజిడబ్ల్యూఐడిసి, టిజిఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టిజిడబ్ల్యూఐడిసి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జడ్పిహెచ్ఎస్ రామగుండం పాఠశాలకు 40 లక్షలు సిఎస్ఆర్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు వెంటనే ఎస్ఎంసి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు వారం రోజులలో ప్రారంభం కావాలని అన్నారు. టిజిఎంఎస్ఐడిసి చేపట్టిన పెద్దపల్లి ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఫస్ట్ ఫ్లోర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించినట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే సంబంధిత చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. జిజిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 98 లక్షలతో మరమ్మత్తు పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రతిపాదనలు పక్కాగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని పాలించే సత్తా
## గాంధీ కుటుంబానికే ఉంది

- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికి చెందిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకే దేశ భద్రత విషయంలో జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ నుండి మొదలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారి రాజీ పడలేదని స్పష్టం చేశారు. కానీ ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రధాన భాగస్వామ్య ఎన్డిఏ ప్రభుత్వం పాకిస్తాన్ యుద్ధం విషయంలో అవలంబించిన ధోరణి యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ తో యుద్ధానికి సన్నద్ధం అయ్యే ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని, కానీ యుద్ధం విరమించే ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు.

# సంస్కరణల వైపు అడుగులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యక దేశం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వాలు ఏర్పడతాయి. సమర్థవంతమైన పాలన అందించకపోతే ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలలో ప్రజలు సంక్షేమానికి కృషిచేసే పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తారు. ప్రజల విశ్వాసం ఉన్నంతవరకే రాజకీయ పక్షాలు అధికారంలో ఉంటాయి. ప్రజల నుండి వ్యతిరేకత వచ్చిన తర్వాత గద్దె దిగటం ఖాయం. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలను గెలిపించవచ్చు, ఓడించవచ్చు. ఓటు ఒక ఆయుధం లాంటిది. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే సమర్థవంతమైన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి రాష్ట్రాలు తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది. సమర్థవంతమైన ప్రభుత్వాలే ప్రజలకు మంచి పరిపాలన అందించగలుగుతాయి. ఈ క్రమంలోనే ఓటింగ్ వ్యవస్థను మరింత సరళీకృతం చేసేందుకు ఎన్నికల సంఘం సంస్కరణలు చేపడుతుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. యువత ఓటు హక్కును వినియోగించుకునేలా సంస్కరణలు చేపట్టింది. దేశ భవిష్యత్తు, ప్రభుత్వాల ఏర్పాటు యువతపై ఆధారపడింది. ఈ క్రమంలోనే యువతను పోలింగ్ కేంద్రాల వైపు నడిపించేలా

ఎన్నికల సంఘము, అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్ల సంఖ్యను 1200 కు తగ్గిస్తూ ఎన్నికల సంఘము ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇక జరగబోయే ఎన్నికలలో 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1200 మంది ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించే ప్రక్రియలో సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్స్ అనుమతించరు. ఈ సమస్యను తీర్చేందుకుగాను ఎన్నికల సంఘము పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు చేయనుంది. కాగా తక్కువ పోలింగ్ నమోదయ్యే పట్టణ ప్రాంతాల్లోనే 1200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు అధికంగా ఉండే అవకాశం ఉంది. ఇక బి ఎల్ ఓ లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నారు. ఓటర్ల జాబితా లను సవరించడంలో బిఎల్వోలు ప్రధాన పాత్ర వహిస్తారు. ఎన్నికల సంఘం వెబ్సైట్లో బిఎల్ఓ ల వివరాలను పొందుపరిచి ఈనెల 23 లోగా గుర్తింపు కార్డులు అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో 1200 మంది ఓటర్లకు మించి ఉండకుండా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుంది. రెండు మూడు రోజుల్లో ఎక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలను గుర్తించి ఉన్నత అధికారులకు నివేదిక లు పంపనున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎన్నికల సంఘము ఎన్నికల నిర్వహణలో నూతన సంస్కరణలను ప్రవేశపెడుతూ అమలు చేస్తుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు, పోలింగ్ కేంద్రాలలో అసౌకర్యం కలగకుండా పలు రకాల చర్యలను, విధానాలను రూపొందిస్తూ అమలు చేస్తున్నారు.

# ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ, 2,4,6(రెండవ, నాలుగవ, ఆరవ) సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య రామచంద్రం, కేయు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో కేయూ ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తిగల కళాశాలలో పరీక్షల ఫలితాలు వెనువెంటనే విడుదల చేయడం జరుగుతుందని, ఉత్తీర్ణత శాతం కూడా బాగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఇందులో రెండవ సెమిస్టర్‌లో 1255మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 1236మంది పరీక్ష రాయగా 620మంది విద్యార్థులు (50.16) శాతం ఉత్తీర్ణత సాధించారు. 4(నాలుగవ), సెమిస్టర్‌లో 952 మంది రిజిస్టర్ చేసుకోగా 927మంది పరీక్ష రాయగా 540మంది విద్యార్థులు (58.25 ) ఉత్తీర్ణిత సాధించారు, అదేవిధంగా6(ఆరవ సెమిస్టర్‌లో) 765మంది రిజిస్టర్ చేసుకోగా 742మంది పరీక్ష రాయగా 582మంది విద్యార్థులు 78.44) శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో 59.97ఉత్తీర్ణత సాధించినట్లు ఉపకులపతి పేర్కొన్నారు.

– రెండవ సెమిస్టర్..: బి ఏ విభాగం రెండవ సెమిస్టర్‌లో 345మంది మహిళలు పరీక్షకు హాజరు కాగా, 160 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా 112 పురుషులు పరీక్షకు హాజరుకాగా 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీకాం



విభాగంలో 154మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 60 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా బీకాం ఫైనాన్స్ విభాగంలో మహిళా విద్యార్థులు 22 మంది పరీక్ష రాయగా ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. పురుష విద్యార్థులు ఆరుగురు పరీక్ష రాయగా, ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో మహిళలు 317 మంది పరీక్ష రాయగా 124 మంది ఉత్తీర్ణత సాధించారు, 200 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 137 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా బిఎ ఆనర్స్ విభాగంలో మహిళలు 18 మంది పరీక్ష రాయగా 8 మంది ఉత్తీర్ణత ఇద్దరు పురుష విద్యార్థులు పరీక్ష రాయగ ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

–నాల్గవ సెమిస్టర్..: నాలుగవ సెమిస్టర్‌లో బిఏ విభాగంలో మహిళలు 230మంది పరీక్ష రాయగా 121మంది ఉత్తీర్ణత సాధించారు. పురుషులు 72మంది పరీక్ష రాయగా 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీకాం విభాగంలో 153మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 67మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 90మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 66మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో 223మంది మహిళ విద్యార్థులు పరీక్ష రాయగా 113మంది ఉత్తీర్ణత సాధించారు, పురుషులు 133మంది పరీక్ష రాయగా 107మంది ఉత్తీర్ణత సాధించారు. బిఏ ఆనర్స్ (సోషయాలజీ) విభాగంలో 14మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా ఐదు మంది పాస్ అయ్యారు. ఆరుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ విభాగంలో ఐదు మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. పురుష విద్యార్థులు ఒక్కరు పరీక్ష రాయగా ఒకరు ఉత్తీర్ణత సాధించారు.

–ఆరవ సెమిస్టర్..: ఆరవ సెమిస్టర్ బిఏ విభాగంలో 197మంది మహిళా విద్యార్థుల పరీక్ష రాయగా, 160మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 60మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 56మంది ఉత్తీర్ణత సాధించారు. కామర్స్ విభాగంలో 96మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 59మంది ఉత్తీర్ణత సాధించారు, 71మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 64మంది ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో 177మంది మహిళలు పరీక్ష రాయగా 119మంది ఉత్తీర్ణత సాధించారు. 121మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 108మంది ఉత్తీర్ణత సాధించారు. బిఏ ఆనర్స్ సోషియాలజీ విభాగంలో 11మంది మహిళ విద్యార్థులు పరీక్ష రాయగా ఏడుగురు ఉత్తీర్ణత సాధించారు. నలుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా నలుగురు వ్యక్తిగత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ విభాగంలో ఐదుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా ఐదుగురు పాసయ్యారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీలత పరీక్షల నియంత్రణ అధికారి సుధీర్, డాక్టర్. గిరిప్రసాద్ అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు

గార్ల, జూన్19 ప్రభాతవార్త: మండల యూత్ కాంగ్రేస్ ఆద్వర్యంలో లోక్‌సభ పక్షనేత, కాంగ్రేస్ పార్టి ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. రాహుల్‌గాంధి జన్మదినాన్ని పురష్కరించుకొని గురువారం మండల కాంగ్రేస్ పార్టి యూత్ అద్యక్షులు అందనాల రాజీవ్ నాయుడు, యూత్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష ఆద్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని జన్మదిన కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దేశ ప్రజల కోసం గాంధి కుటుంబం పాటుపడటమే కాక ప్రాణాలనుసైతం త్యాగం చేసాయారన్నారు. పార్టి అధికారంలో దేశంలో ఉపాధిహామీ, విద్యాహక్కు, సమాచారహక్కుచట్టాలను తీసుకొచ్చారని, లక్ష ఎకరాల భూమిని అటవీహక్కు చట్టం కింద పంపిణి చేయడం జరిగిందన్నారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలవైపు నిలిస్తు, నియంతృత్వాన్ని నిలదీస్తు బిజెపి ప్రజావ్యతిరేక పాలన లోటు పాట్లను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తు దేశఅభివృద్ది కోసం నిరంతరం తపిస్తున్న ప్రజా నాయకుడు రాహుల్‌గాంధి అని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా భ్రారత్ జోడోయాత్రతో యావత్ భారత జాతిని జాగృతం చేసుకుంటు కాంగ్రేస్ పార్టికి పునరుత్తేజం తెచ్చిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్‌గాంధికి భవిష్యత్‌లో మంచి ఆయురారోగ్యాలను అందించి, దేశాన్ని అభివృద్ది బాటలో నడిపేందుకు, ప్రజలకు సేవచేసేందుకు దేశప్రధానిగా కావాలని కోరుకుంటున్నామని అందుకు ప్రతికార్యకర్త, నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అనంతరం జన్మదినాన్ని పురష్కరించుకొని స్థానిక ప్రాధమిక పాఠశాలలో ఫ్రెండ్స్ యూత్‌కాంగ్రేస్ రాజీవ్, యాకూబ్‌పాష, కోటేష్ పాఠశాల ఉపాద్యాయులు మాళోత్ శివ, బాణోత్‌వీరు,లతో కలిసి 50మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసిమాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, ఇల్లందు మార్కెట్‌కమిటి డైరక్టర్ భూక్య అశోక్, యూత్ కాంగ్రేస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, ఎన్ఐఎస్‌యు మండల అద్యక్షులు చింతల కోటేష్, పార్టి నాయకులు కట్టాశ్రీను, కోలకుమార్ గౌడ్, లెనిన్, లిగాల నాగేశ్వరావు, జాటోత్ రమేష్, కూసుకుంట్ల ఉపేందర్‌రెడ్డి, భద్రాద్రి, కడియం వెంకన్న, మాన్సింగ్, భూక్య రాంసింగ్, బోడశ్రీకాంత్, మోత్కూరి విద్యాసాగర్, కార్యకర్తలు, తదితరులన్నారు.



# నమ్మిన అన్నకు శటగోపం పెట్టిన తమ్ముడు

**వ్యాపారంలో ఒక కోటి 37లక్షలు ముంచిన తమ్ముడు**

**ఛాంబర్స్ ప్రతినిధులు పోలీసులు న్యాయం చేయాలి**

**విలేకరుల సమావేశంలో బాధితుల వేడుకోలు**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వ్యాపారంలో నమ్మి క్యాష్ కౌంటర్ పై ఉంచినందుకు .కోటి రూపాయలకు పైగా మోసం చేయడమే కాకుండా బెదిరింపులకు పాల్పడుతున్న చల్ల సంపత్ పై తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని చల్ల సాంబలింగం అనే బాధితుడు అధికారులను వేడుకున్నారు. గురువారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు చల్ల సాంబలింగం మాట్లాడుతూ తాను తన తమ్ముడు చల్ల సంపత్ తో కలిసి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో 2016నుండి కేశవ ట్రేడర్స్ పేరుతో మిర్చి వ్యాపారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో తాను బయట విషయాలు చూసుకుంటుండగా తన తమ్ముడు చల్ల సంపత్ క్యాష్ కౌంటర్ పై కూర్చుని ఆర్థిక లావాదేవీలు చూసేవాడని అన్నారు. ఈక్రమంలో



వ్యాపారంలో వచ్చిన రూ.24 లక్షల లాభం, 12లక్షల తక్ పట్టీల డబ్బులు 37లక్షల నగదు, ప్లాట్ల వ్యాపారంలో మరో 83 లక్షల రూపాయలు తన సొంతానిక వాడుకున్నారని అన్నారు. తనకు రావలసిన డబ్బులు అడిగితే తాను డబ్బులు ఇవ్వనని డబ్బులు అడిగితే మిమ్మల్ని చంపుతానని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. దీంతో తాము చాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రెటరీ చక్రపాణి వద్దకు వెళ్లగా, అతను పంచాయతీ నిర్వహించి తన తమ్ముడి నుండి తనకు రూ. 20 లక్షల విలువ చేసే భూమి, రైతుల వద్ద నుండి రావలసిన మరో 10లక్షలు వచ్చేటట్లు తీర్మానం చేశారని అన్నారు. ఈపంచాయతీ తనకు నచ్చకపోవడంతో తాను మూడు నెలల క్రితం ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రెటరీ చక్రపాణి పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పంచాయతీ తీర్మాన పత్రాన్ని పోలీసులకు చూపించగా పోలీసులు సైతం పెద్దలు చేసిన తీర్మానానికి కట్టుబడి ఉండాలని అంటున్నారని అన్నారు. దీంతో తాము విషయాన్ని అర్తి సెక్షన్ అధ్యక్షుడు లింగారెడ్డి వద్దకు వెళ్లగా లింగారెడ్డి సైతం చక్రపాణి చేసిన తీర్మానం ప్రకారమే నేర్చుకోవాలని లేని యడల నీ ఇష్టం ఉన్న చోటు చెప్పుకోవాలని నిరక్ష ్యంగా మాట్లాడాలని ఆవేదన వ్యక్తం చేశారు. తాను వ్యాపారం కోసం అప్పుగా రూ.45 బ్యాంకులో, తెలిసిన వారి వద్ద నుండి మరో 45 లక్షలు అప్పుగా తీసుకున్నానని అన్నారు. తమ కూతురికి కట్నంగా ఇచ్చిన ఫ్లాట్ సైతం బ్యాంకులో కుదవబడి ఉందని తనకు రావలసిన డబ్బులు ఇవ్వాలని తన తమ్ముడిని ఎంత ప్రాధేయపడిన కనీస కనికరం చూపించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తన తమ్ముడి నుండి తనకు, తన కుటుంబానికి ప్రాణ భయం ఉన్నందున చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పోలీసులు, జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేనిదే తమ కుటుంబానికి ఆత్మహత్యలే శరణ్యమని వేడుకున్నారు.


## పబ్లిక్ నోటిసు

ఇందుములంగా సమస్త ప్రజలకు తెలియజేయునది. ఏమనగా మా యొక్క క్లయింట్ ఆముదాల సుమతి w/oసుదాకర్ గౌడ్,R/O నమరగొముల, బీబీనగర్ మండలం, యాదాద్రి జిల్లా, నా యొక్క భర్త **ఆముదాల సుధాకర్ గౌడ్** కి శ్రీవేణి ఫాం లాండ్స్ లో భాగస్వామ్యం హక్కు కలవు దాని నిమిత్తం ఈ సర్వే నెంబర్లు 204, 205, 229, 230, 231, 234, 234/A ,235, 235/A, 235/B 235, 236, 237, 238 ,239, 241, 242, 249, 252, 252/F, 252/D2, 253/1, 253/A1, 253/A2, 253c, 256, 260, 262, 262/A, 252/A2 295/Fలో మొత్తం విస్తీర్ణం 204 ఎకరాలు ఇది ఆలింపూర్ గ్రామ శివారులో మరియు బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా పై కోర్టులో OS 18/2019 అను దావా శ్రీవేణి ఫాం లాండ్స్‌పై మరియు భాగస్వాములపై జనగామ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్‌లో కేసు వేయడం అయింది. దినిలో కోర్టు నుండి మా క్లయింట్ కి స్టేటస్ కోఆర్డర్ వచ్చింది. దిని IA 163/2019 ఇట్టి ఆర్డర్ ను సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం జనగామ మరియు బచ్చన్నపేట రెవెన్యూ కార్యాలయంలకు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలకు తెలియజేయడం అయింది. మరియు పై తెలిపిన భూమి తాలుక నిషేదిత భూముల జాబితాలో పెట్టడం అయింది.మరియు ఎటువంటి రిజిస్ట్రేషన్ కాని మోటేషన్ కానీ మరియు లావాదేవీలు కాని అనుమతి ఇవ్వలేదు అని తెలియజేయడమైనది.పై తెలిపిన కోర్ట్ ఆర్డర్ పెండింగ్‌లో ఉండగా కొంత మంది అవకాశవాదులు ఇట్టి భూమి క్రయవిక్రయాలు లావాదేవీలు చేసున్నారు అని తెలియవచ్చింది. కాబట్టి హెచ్చరిక ఏమనగా ప్రజానీకానికి పై తెలిపిన కేసు పెండింగ్‌లో ఉన్నది.ప్రజలు ఎటువంటి లావాదేవీలు కాని క్రయ విక్రయాలు చేయకుడదు అని తెలియజేయుచున్నాము. ఇట్టి నోటిస్ తదుపరి కాని ఎటువంటి లావాదేవీలు చెల్లవు కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

బి.అజయ్,బి.అవినాస్,ఎన్.సిద్దులు,నాయవాదులు

# కాటారం వార్త

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*చిట్యాల, జూన్ 19 ప్రభాతవార్త:*

రైతు సంక్షేమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై అందించనున్న డ్రిప్, స్ప్రింక్లర్లు ను గురువారం ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. ప్రధానంగా దేశానికి వెన్నెముక అయినా రైతు సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సీఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా రైతులకు ధాన్యానికి క్వింటాల్ కు బోనస్ అందించి రైతాంగానికి చేదోడు



వాదోడుగా నిలుస్తున్నట్లు పునరుద్ఘాడించారు. నీటి ఎద్దడి నివారణ ను పూడ్చేందుకు డ్రిప్పు లను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ డ్రిప్, స్ప్రిం కలర్లను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటలు, కూరగాయలు, మిరప, పత్తి, మొక్కజొన్న, ఆయిల్ ఫామ్ , మలబరి తోటల సాగుపై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు ఇప్పటికే ఈ ఏడాదికి 142 మంది లబ్ధిదారులకు సుమారు 143 .12 హెక్టార్లలో సుమారు కోటి రూపాయలను సబ్సిడీ పై డ్రిప్, స్ప్రిన్కర్ పరికరాలను అందించడం జరిగిందని చెప్పారు. రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించి అధిక లాభాలు పొందాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. సమావేశంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, సిగ్నెట్ కంపెనీ ఏరియా మేనేజర్ రాజు, జైన్ కంపెనీ ప్రతినిధి శ్యామ్ సుందర్, నాయకులు కామెడీ రత్నాకర్ రెడ్డి, గడ్డం కొమురయ్య, చిలుకల రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ఒరం సమ్మయ్య ,దొడ్డి కిష్టయ్య, అరకొండ కుమార్, చిలుముల రాజమోళి, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర కు ఘన స్వాగతం

*చిట్యాల, జూన్ 19 ప్రభాతవార్త:*



అమెరికా పర్యటనను ముగించుకుని హైదరాబాదుకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలకు మండల నాయకులు గురువారం ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు, నాయకులు పెరుమాండ్ల రవీందర్, ఏలేటి రాజు, దామెర రాజు, రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ తిరుపతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి పాగావేయడం ఖాయం

*చిట్యాల, జూన్ 19 ప్రభాతవార్త:*



రానున్న భవిష్యత్తు రాజకీయాలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమనీ ఆ జిల్లా అధ్యక్షుడు ఏడు నూత ల నిశి ధర్ రెడ్డి జోష్యం చెప్పారు. ఈ మేరకు మండలం లోని జూకల్ బి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షత విజయ సంకల్ప సభ గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షుడు నిశి ధర్ రెడ్డి , బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు , వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ జన్నే మొగిలి లు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమ కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నేడు భారత్ నరేంద్ర మోడీ నేతృత్వంలో నిలిచిందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, సీనియర్ నాయకులు సుద్దాల వెంకటరాజా వీరు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ కాలిఫ్, గుండా సురేష్, జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమైక్యలపై జాతీయ శిక్షణ

*భీమదేవరపల్లి జూన్ 19 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఆదర్శ సమస్యల నిర్వహణపై జాతీయస్థాయి శిక్షణ భరతమాత మండల సమైక్యలో నిర్వహించారు. గురువారం రోజున ఈ శిక్షణా కార్యక్రమానికి ఏపీడి వెంకటేశ్వర్లు డిపిఎం అనిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మహారాష్ట్ర నుండి 25 మంది హెచ్సీఎల్ ఫౌండేషన్ నుండి ఆరుగురు శిక్షణకు హాజరయ్యారు. శిక్షణలో భాగంగా మూడవ రోజున భీమదేవరపల్లి మండలంలోని భరతమాత మండల సమైక్య నవచైతన్య గ్రామ సమైక్య, ఎస్ హెచ్ జి లను సందర్శించి సంఘాల నిర్వహణ కార్యక్రమం అమలు తీరు తెలుసుకున్న అనంతరం క్షేత్ర సందర్శన లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీఎన్ దేవానంద్ మురళి శ్రీనివాస్ అక్షయ మండల సమైక్య పరాధికారులు బోర్డు సభ్యులు గ్రామ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

*భూపాలపల్లి రూరల్, జూన్ 19, ప్రభాతవార్త :*



ప్రవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వాటి పర్మిషన్ రద్దు చేయాలని పిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రవేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల పుట్టుకస్తూ ధనార్జనే ధ్యేయంగా భావిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బులు దోచుకుని ధనం చేసుకుంటున్నా పరిస్థితి ఉందని, టర్మ్ ఫీజు లని, అడ్మిషన్ ల పేరిట అనేక రకాలుగా దోచుకుంటున్న పరిస్థితి జిల్లాలో నెలకొందని అదేవిధంగా పాఠశాలలలోని పుస్తకాలు స్కూలు యూనిఫాంలో అమ్ముతున్న పరిస్థితి ఉందని విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి తమకు ఇష్టం వచ్చిన ఫీజులు పెట్టుకొని వసూలు చేస్తున్న పరిస్థితి ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పిఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు లేనియెడల పిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు..

## పెద్దచెరువు శిఖం భూములకు శాశ్వతంగా ట్రంచ్ ఏర్పాటు చేయండి

### -సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నాగేశ్వరావు

*గార్ల, జూన్19 ప్రభాతవార్త:*



గార్లపెద్ద చెరువులో శిఖం భూములకు కబ్జాకు గురికాకుండా శాశ్వతంగా ట్రంచ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నున్నా నాగేశ్వరావు డిమాండ్ చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు 766సర్వే నంబర్లో ఉన్నవందలాది ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించుకొని, నిబంధనలకు విరుద్ధంగా బావులు తీసి విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి పంటలను పండించుకోవడంతో ఆయకట్టు రైతులు సాగుచేసుకుంటున్న భూములకు నీరందక ఆందోళన చెందుతున్నారన్నారు. ఉన్నతాధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా నామమాత్రపు సర్వేలు చేసి చేతులు దులుపుకుటుంన్నారని ఆరోపించారు. ఈవిషయంపట్ల ఎంపి, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి కబ్జానుండి భూములను కాపాడాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, రైతులు గుండేటి వీరభద్రం, శ్రీను, తదితరులున్నారు.

## విద్యార్థులకు డ్రగ్‌ఫ్రీ

### ఇండియా స్కీమ్‌పై అవగాహన

### - సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్

*జనగామ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త :*

జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ నల్సా యొక్క డిఏడబ్ల్యూఎన్ (డౌన్) డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్-2025పై అవగాహన సదస్సు ను జనగామ (జడ్పీహెచ్ఎస్) జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఎలా తయారవుతాయి, అవి మనుషులపై ఎలాప్రభావం చూపుతాయి, వాటికి యువత ఎలా బానిసలు అవుతారు, మాదకద్రవ్యాలు అమ్మేవారు చిన్నపిల్లలను ఎలా టార్గెట్ చేస్తున్నారు, వారిని ఏ విధంగా బానిసలను చేస్తున్నారు అనే విషయాలపై విపులంగా విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఏ విధములైన తినే వస్తువులను తీసుకోరాదని, ఎవరిని నమ్మవద్దు అన్నారు. మాదకద్రవ్యాలు చాక్లెట్స్ రూపంలో గానీ, స్టిక్కర్స్ రూపంలో గానీ ఏరూపంలోనైనా ఉండవచ్చునని, జాగ్రత్తగా ఉండాలన్నారు. సెల్ఫోన్లను వాడవద్దన్నారు. ఇంటర్నెట్ వాడకం ఈవయసులో వాడరాదన్నారు. అపరిచితుల బండ్లపై లిఫ్ట్ ఇస్తాను అంటే వెళ్ళవద్దని, ఈవిషయంలో బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. చెప్పిన మాటలు విని వారితో వెళ్ళవద్దని, కిడ్నాప్అయ్యే ప్రమాదం ఉందన్నారు. చివరిగా బాల్య వివాహాల గురించి విపులంగా విద్యార్థులకు వివరించారు. అలాంటి సందర్భాలు వస్తే ఉపాధ్యాయులకు తెలియజేయాలని, లేదా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థకు తెలియచేయాలని తెలిపారు. సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు జడ్పీహెచ్ స్కూల్ ఎంఈవో జి.శంకర్ రెడ్డి, ఆ స్కూల్ టీచర్లు, పిఎల వి.జితేంద్ర ఇతర పిఎల్వీలో పాల్గొన్నారు.



## 11ఏళ్లుగా దేశంలో సుస్థిర పాలన

మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు

పరకాల జూన్ 19 (ప్రభాత వార్త)గత 11 ఏళ్లుగా దేశంలో సుస్థిర పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు.గురువారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమం పరకాల పట్టణ బీజేపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు..ఆపరేషన్ సిందూర్‌తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోదీ చూపించారన్నారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బీజేపి ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం దేశ సేవ, సుపరిపాలన, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. . రక్షణ పరంగా ప్రపంచంలోనే భారత్ ధీటైన శక్తిగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆర్ పి. జయంత్ లాల్, ఏపిఎంసి వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కూతురు రాజు, రూరల్ మండల అధ్యక్షుడు కాసాగాని రాజకుమార్, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్,మార్త రాజభద్రయ్య ,బెజ్జంకి పూర్ణ చారి, ఎర్ర రామన్న, మేకల



రాజా వీరు, దార్ననారాయణదాస్, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మార్త బిక్షపతి, బండి రవి,కొమ్మిడి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివకుమార్, మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, ఆకుల రాంబాబు, మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద, బాసని హేమలత, ఆర్ పి సంగీత పాలకుర్తి ప్రతాప్, ముత్యాల దేవేందర్, జి నర్సయ్య, దయ్యాల దేవరాజ్, బాలాజీ మురళీకృష్ణ, పుట్ట రవీందర్, ఆకుల శ్రీధర్, పిట్ట కిషోర్, పల్లె బోయిన భద్రయ్య, దాసరి వెంకటేశ్వర్లు, భూర వెంకటేశ్వర్లు, సంఘ నరేష్, కాలువల గోపీనాథ్, కోడల లింగమూర్తి,,గాజర్ల సదానందం జనగాని రాజు, మంతెన సంతోష్, భాస్కర్ బాబు యాదవ్, బిక్షపతి బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## లాల్ బహదూర్ కళాశాల అధ్యపకుడు సుధాకర్ కు డాక్టరేట్

ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూన్ 19: స్థానిక లాల్ బహదూర్ కళాశాల భౌతికశాస్త్ర విభాగంలో పనిచేస్తున్న కొత్తపల్లి సుధాకర్ కు ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో ప్రొఫెసర్ సీ హెచ్. శ్రీనివాస్ పర్యవేక్షణలో " ప్రిపరేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పాలి ఈథీలీన్ ఆక్సైడ్ మెట్రిక్స్ బేస్డ్ నానో కంపోజిట్స్"అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి ఫిజిక్స్ విభాగం ఉస్మానీయ యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రదానం చేసారు.ఈ సందర్భంగా లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపాల్, ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర విభాగాల అధ్యాపకులు , అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం

జూన్ 19 (ప్రభాత వార్త)

దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకొని రక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్,



ఎండి రంజాన్ అలీ, పోరండ్ల సంతోష్, మేరుగు శ్రీశైలం, బండి సదానందం, చందుపట్ల రాఘవరెడ్డి, నల్లెల్ల అనిల్ , మార్క రఘుపతి గౌడ్, దుబాసి వెంకటస్వామి, జాఫర్ రిజ్వి , వొంటేరు శ్రావణ్ కుమార్, పోరండ్ల వేణు, మంద నాగరాజు, పబ్బ శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, జంగిలి సతీష్, గడ్డం శివ, బొచ్చు శ్రీధర్, జెమిని, బొమ్మ కంటి చంద్రమౌళి, దొమ్మటి నాని, అల్లం శ్రీరామ్, ఏకు రవికుమార్, దుప్పటి సాంబశివుడు, బండారు కృష్ణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## పేద పిల్లల కోసం 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను కేటాయించడం పట్ల హర్షం

పరకాల జూన్ 19 (ప్రభాత వార్త)



విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు కంకణం కట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి బడుగు బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు ఎన్ఎస్ యువ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్ హర్షంఒక ప్రకటనలో వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణగా మారుస్తామని ఆనాడు ప్రగల్బాలు పలికిన కేసీఆర్ ఏనాడు కూడా పేద విద్యార్థుల పక్షాన ఆలోచించలేదని, నేడు సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ ఇద్దరు కూడా బడుగు బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కంకణం బద్దులై ఉన్నారన్నారు. నాడు పిల్లలకు ఆహారం, కిట్స్ కూడా పంపిణీ చేయలేని ప్రభుత్వం, నేడు ప్రజా పాలనలో భాగంగా సీఎం పేద పిల్లల కోసం 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను కేటాయించారన్నారు. అదే నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారికి సన్నబియ్యం, కిట్స్, బుక్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారని, పాఠశాల విద్యార్థుల తరపున ఎన్ఎస్ యువ ఆధ్వర్యంలో సీఎం, టీపీసీసీ అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు.

## వైబ్రాంట్ అకాడమీ లో ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

జూన్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




ప్రపంచ యోగ దినోత్సవన్ని పురస్కరించుకొని ముందస్తుగానే హన్మకొండ నక్కలగుట్టలోని వైబ్రాంట్ అకాడమీలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాలో భాగమైన ప్రాణాయామం, ఆసనాలు, సూర్య నమస్కారాలు చేయించడం జరిగింది. తదనంతరం మాట్లాడుతూ ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగడం భారతీయులందరిగా మనం గర్వించదగ్గ విషయమని ఈ దేశంలో పుట్టినయోగ విశ్వవ్యాప్తం చేయడం అనేది చాలా గొప్ప విషయమని తెలియజేశారు. యువత యోగ చేయడం వల్ల మానసిక , శారీరక ప్రశాంతత కలుగుతుందని తద్వారా శక్తివంతమైన భారతవని వృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి, వైబ్రాంట్ అకాడమీ చైర్మన్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ టి. శేషు కుమార్, టి. సహజ, జి. షామిలి, గుమ్మడి రామ్ , యోగా సాధకులు శ్రీవిద్య, రాజేష్ లు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం.

శాయంపేట, జూన్ 19,(ప్రభాతవార్త)



భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు ను స్థానిక ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు శాయంపేట లోని రైతుల సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించారు.భూ సమస్యలకు సంబంధించిన సుమారు 333 దరఖాస్తులను గ్రామంలోని రైతులు అర్జీ చేసుకున్నట్లు ఎమ్మార్వో వెల్లడించారు. రైతులకు భూ సమస్యలు ఉంటే నేటిలోగా దరఖాస్తులు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు ఎమ్మార్వో,ఎంఆర్ఐ రమేష్ ఖన్నా,ఏఎస్ఓ ప్రవీణ్,నాగరాజు,శ్రీను,విజయ్,రాజు,శశికాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి.

శాయంపేట, జూన్ 19, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మారేపెల్లి క్రాంతికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు క్రాంతి కుమార్,సుమన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం దరఖాస్తు స్వీకరణ గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేద సన్నకారి రైతులు ఎన్నో ఏండ్లుగా వాళ్లకు ఉన్న భూములు కాస్తు చేసుకుంటూ జీవిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన పేద రైతులకు మాత్రం పట్టాలు ఇవ్వలేదని వెల్లడించారు.కొందరు రైతులు దరఖాస్తులు ఎలా చేసుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కాబట్టి ఇంకో వారం రోజులు దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారేపల్లి విజయ్ కుమార్,కిరణ్,భాను తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్లతోపాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పరిమిషన్ లేని శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేయాలి

సంఘాలుజూన్19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హన్మకొండ జిల్లాలో పరిమిషన్ లేకున్న ఇష్ట రాజ్యాంగ బ్రాంచిలు ఓపెన్ చేసుకొని విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజుల దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేయాలని హన్మకొండ బ్రాంచ్ దగ్గర ఎం ఎస్ ఎఫ్, ఏ భి ఎస్ ఎఫ్, బి ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ ముందు దర్న చేయడం జరిగింది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మంద నరేష్, బోట్ల మనోహర్, బొచ్చు తిరుపతిలు మాట్లాడుతూ జిల్లాలో కనీస పరిమిషన్ లేకుండా ఇష్ట రాజ్యాంగ అడ్మిషన్స్ లేకుండా లక్షల్లో ఫీజుల దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యసంస్థలను మూసివేయకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరం అని అన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పరిమిషన్ లేని శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసివేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు, లేని యెడలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను పోలీస్ లు సముదయించారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, సాయి గణేష్, రూపేష్, మురళి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# దాతల డబ్బులు మాయం.....

# న్యాయం చేయాలని ములుగు కార్యాలయం ముందు నిరసన

మంగపేట జూన్19, ప్రభాతవార్త.

అనారోగ్యంతో మంచాన పడిన తండ్రి చికిత్స కోసం దాతల సహాయం కోసం దాతలను ఆశ్రయించి, కొంత మేరకు వచ్చిన నిధులు కూడా కుటుంబ సభ్యుల ద్వారానే దుర్వినియోగం కావడం ఒక పేద కుటుంబానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కుటుంబ సభ్యులు కాజేశారని బాధితులు జిల్లా కలెక్టర్ కార్యాయం ముందు న్యాయం చేయాలని ప్లకార్డులు పట్టుకుని మృతుడు సత్యం భార్య, ఇద్దరు కుమార్తెలు నిరసన వ్యక్తం చేశారు వివరాలు ఇలా ఉన్నాయి. మంగపేట మండలం కమలాపురంకు చెందిన బాధిత కుటుంబ సభ్యులు కలెక్టర్ ,తహసీల్దార్ కార్యాలయం ముందు ప్లకార్డులు పట్టుకుని ఆవేదన, నిరసన వ్యక్తం చేశారు.కమలాపురంలోని అల్లూరి సీతారామరాజు వీధికి చెందిన సత్యం అనే వ్యక్తి గ్రామంలో ఓ కేబుల్ ఆపరేటర్ వద్ద పని చేస్తూ, కొంతకాలం క్రితం పక్షవాతంతో మంచాన పడ్డాడు. కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఆయన భార్య కోరుకొప్పుల రాణి, కూతుళ్ల రేణు అక్షయ, రేణు అక్షి తలు తమ వాట్సాప్ గ్రూపుల ద్వారా సాయం కోసం దాతలకు వేడుకున్నారు. దాతలు హృదయపూర్వకంగా స్పందించి దాదాపు రూ.10 లక్షల వరకు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. కొంత నగదు ఇచ్చారు అయితే అందిన మొత్తంలో రూ.4 లక్షల వరకు మాత్రమే వైద్యానికి ఖర్చయ్యిందని, మిగిలిన రూ.6 లక్షలు తమ బాబాయిలు రాజు, నరేష్ లు స్వధీనం చేసుకున్నారని బాధితులు వాపో తున్నారు. అంతేకాకుండా, తమపై అధికారం చెలాయిస్తూ



ఎవరికి చెప్పు కుంటారో చెప్పుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. అంతే కాకుండా, ఉమ్మడి ఆస్తిలో తమకు వచ్చే వాటాలను కూడా గ్రామానికి చెందిన బాలసాని వెంకటేశ్వర్లు, జయ, తెలగాని సంతోష్ లకు అమ్మేశారని ఆరోపించారు. తమ వద్ద బలవంతంగా సంతకాలు చేయించారని, ప్రాణాలకు ముప్పుగా మారుతున్న పరిస్థితుల్లో అధికారులు స్పందించి న్యాయ చేయా లన్నారు. న్యాయం చేయకుంటే మా కుటుంబం అన్యాయం అవుతుందని బాధితులు వేడుకుంటున్నారు.

## టిపిసిసి కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డిని శాలువాతో సన్మానించిన కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు

### ముఖ్యమంత్రికి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన రామ్ రెడ్డి



**ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూతన కమిటీ విడుదల చేసిన నూతన టీపీసీసీ కార్యదర్శి గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లాడి రామ్ రెడ్డి నియామకం కాగా హర్షం వ్యక్తం చేశారు. ములుగు వారి స్వగృహంలో పూల బొకేలు అందజేసి స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చల్ల నారాయణరెడ్డి, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శి, వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు.కందుల సందీప్ సోషల్ మీడియా విభాగం పార్టీ ఎన్రోలర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాడి రామ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చాలా గొప్పది కులాలకు మతాలకు అతీతంగా కష్టపడిన వారికి పదవులు వరిస్తాయని, నా మీద నమ్మకంతో నాకు నిండు గౌరవంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్కకి, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ కి ప్రత్యేకంగా ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదములు తెలిపారు.

## అజ్మీరా మాలతి ని పరామర్శించిన భూక్య జంపన్న

ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం దొడ్ల కొత్తూరు గ్రామానికి చెందిన మాలతి హనుమకొండ లోని సంకీర్తన హాస్పిటల్ లో చికిత్స పొందు తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భూక్య జంపన్న హాస్పిటల్ కి వెళ్లి మాలతి ఆరోగ్య పరిస్థితులు తెలుసు కున్నారు. ఆమె కుటుంబం తో మాట్లాడి మనో ధైర్యాన్నిచ్చారు. డాక్టర్ తో మాట్లాడి అజ్మీరా మాలతికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# బండారుపల్లి మోడల్ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ఆవిష్కరణ

### నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన.
### బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.
### చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి.మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లిలోని పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి పాఠశాలలో కొత్తగా కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు త్వరగతిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ లను ఏర్పాటుచేస్తామని స్పష్టం చేశారు.ములుగు లాంటి గిరిజన ప్రాంతంలోని విద్యార్దులు చదువులో బాగా రానిస్తూనే పాఠశాల స్థాయి నుండే సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకొని, అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాల విద్యార్దులకు ధీటుగా ఉన్నత స్థానంలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో ఇన్ఫోసిస్ సంస్థ చే కంప్యూటర్లను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 10 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జయదేవ్, కో ఆర్డినేటర్ అర్షం రాజు, సాంబయ్య, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పాఠశాలలకు వంటపాత్రల పంపిణీ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త



ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పై ప్రత్యేక దృష్టిసారించింది. అందులో భాగంగా వెంకటాపురంమండలంలోని ఎంపిక చేసిన 45 ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకం కింద వంట పాత్రలు మంజూరయ్యాయి.ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి. సత్య నారాయణ ఆధ్వర్యంలో సంబంధిత ప్రధానోపాధ్యాయులకు వంటపాత్రల అందజేత కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వంటపాత్రలను జాగ్రత్తగా ఉపయోగించాలని, ప్రతి రోజు మెనూను పాటిస్తూ రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో నాయకులగూడెం, రంగరాజపురం కాలనీ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పి.సూర్యనారాయణ, ఎన్. నరసింహస్వామి, భుజంగరావు, సి.ఓ. ఆదిలక్ష్మి ్మ, ఎం.ఐ.ఎస్. యశోద, సి.ఆర్.పి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బడిబాట కార్యక్రమం

### బడిబాటలో 986 మంది 1వ తరగతి విద్యార్థుల నమోదు
### పాఠశాలల్లో ఘనంగా స్పోర్ట్స్ డే కార్యక్రమం



**ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమం గురువారంతో ముగిసింది. జూన్ ఆరవ తేదీ నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమం సందర్భంగా ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట, తాడువాయి మండలాలలో ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు ఆయా గ్రామాలలో ముమ్మరంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నమోదు కోసం ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో వెళ్లి విద్యార్థుల తలి దండ్రులకు అవగాహన కల్పించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు శాతం పెంచారు. విద్యార్థుల తల్లి దండ్రులను మోటివేట్ చేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ నేపథ్యంలో బడిబాట కార్యక్రమం చివరి రోజున ఆయా పాఠశాలల్లో స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను కబడ్డీ, కోకో, క్రికెట్, లంగడి క్రీడలను ఉపాధ్యాయులు ఆడించారు. కాగా ఈ విద్యా సంవత్సరం ఒకటవ తరగతిలో 986 మంది విద్యార్థులు బడిబాట కార్య క్రమంలో నమోదైనట్లు కోఆర్డినేటర్ 03 సాంబయ్య ప్రభాతవార్తకు తెలిపారు.



## షీ టీమ్స్ ఆధ్వర్యంలో పసర జిల్లా పరిషత్ పాఠశాల బాలికలకు అవగాహన కార్యక్రమం

### షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా
### విద్యసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్ తో నిరంతరం నిఘా

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** జిల్లా ఎస్పీ. శబరిష్, జిల్లా అధికారి ఆదేశాల మేరకు, సి. సి. యస్. ఇన్స్పెక్టర్ బి. రమేష్, సూచనల మేరకు గురువారం షీ.టీం.ఎస్. ఐ.మోనిక, పసర 2 వ ఎస్సై సిహెచ్. ఎర్రయ్య లతో కలిసిపసర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో స్టూడెంట్స్ కి. షీ.టీం. పని తీరు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షి.టీం ఎస్. ఐ మోనిక మాట్లాడుతూ..జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో,షి టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారు అని అన్నారు.మహిళలు ,బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం చేయడం జరిగింది అన్నారు. మహిళలు,బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు



షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎలాంటి వేధింపుల కైన గురయ్యే మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని,అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712670115 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. విద్యార్థినిలకు,, మహిళలకు, కళాశాల విద్య చాలా ముఖ్యమైనదని ఎవరు కూడా మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా మంచిగా చదువుకోవాలని ప్రతి ఒక్కరి రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని,మీకు తెలియకుండా షీ టీమ్ పోలీసులు విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుంది అని తెలిపారు.షీ టీమ్స్ సిబ్బంది ప్రతిరోజు పాటశాలను ,కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు బాలికలకు షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి,ఈవిటిజింగ్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్ ఎఫ్, సి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు, లాభాల గురించి అవగాహన కల్పించామని ఆమె అన్నారు.

## ములుగు జిల్లా విద్యాశాఖ నుండి అప్పని జయదేవ్ ను తక్షణమే తొలగించాలి

### ములుగు జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి. డిమాండ్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ములుగు జిల్లా విద్యాశాఖలో అవినీతి సూత్రధారి, అప్పాని జయ దేవ్ ను ఏ. సి. జి. ఇ.జిల్లా సైన్స్ అధికారి పదవుల నుండి తక్షణమే తొలగించాలని గురువారం నాడు, ఉపాధ్యాయ ఫెడరేషన్ టి. ఎస్. టి.యు. ఎఫ్. డెమోక్రటిక్, టీచర్స్ ఫెడరేషన్ డి.టి.ఎఫ్.తెలంగాణ ప్రోగ్రెసివ్ రికగ్నైజడ్ టీచర్స్ ఫెడరేషన్ టి.పి.టి.ఎఫ్. ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు. చల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా శాఖ స్టీరింగ్ కమిటీ అత్యవసరంగా సమావేశమైనది. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ బాధ్యులు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని కన్నాయిగూడెం మండలం లక్ష్మీ మ్రపురం పాఠశాల ఉపాధ్యాయుడి నుండి, 20వేల రూపాయలను లంచంగా తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఉదంతాన్ని చర్చించడం జరిగింది. గత సంవత్సర కాలం నుండి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో, విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతి బాగోతాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బయట పెట్టింది. అనేక రోజులుగా జిల్లా విద్యాశాఖాధికారి అవినీతి పరంపరను పత్రికలు పుంఖాను పుంఖాలుగా ప్రచు రించాయి. జిల్లా కలెక్టర్ తో పాటు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి మూడు సార్లు జిల్లా విద్యాశాఖాధికారి అవినీతి గురించి వినతి పత్రాలను సమర్పించడం



జరిగింది. చాలా కాలం నుండి విద్యాశాఖాధికారి అవినీతికి వెన్నుదన్నుగా నిలుస్తున్న జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆర్థిక అరాచకత్వాలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బట్టబయలు చేసింది. ఉన్నతాధికారుల నుండి ఎలాంటి చర్యలు లేకపోవడం వల్లనే అత్యంత బరితెగింపు తనంతో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోనే సాక్షాత్తు విద్యాశాఖాధికారే లంచం తీసుకుంటూ, పట్టుపడడం సభ్య సమాజాన్ని నివ్వెర పరిచిందని, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తెలియజేస్తున్నది. జిల్లా విద్యాశాఖాధికారి ఇంతగా అవినీతి కూపములో మునిగి భ్రష్టు పట్టడానికి మూల సూత్రధారి అయిన, అప్పని జయదేవ్ ను ఇప్పటికైనా ఏసీజీఇ , జిల్లా జిల్లా సైన్స్ అధికారి విధుల నుండి తొలగించి అతని అవినీతి చర్యల పైన సమగ్ర విచారణ జరపాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యంతో కుమ్మక్కై పరీక్షల్లో విచ్చలవిడిగా మాస్ కాపీని ప్రోత్సహిస్తూ, విద్యార్థుల నుండి వసూళ్ళకు పాల్పడుతున్న అప్పని జయదేవ్ పై శాఖాపరమైన చర్యలు తీసు కోవాలని యుయస్పీసీ కోరనైనది. ఇంకా ఇతనిని ఉపేక్షి స్తూ కొనసాగించినట్లయితే, తన నేర్పరితనముతో అవినీతికి కొత్తదారులు వెతికి విద్యాశాఖను మరింతగా,భ్రష్టు పట్టించ గలదని యుయస్పీసీ తెలియజేశారు.. అలాగే గతంలో అక్రమ బదిలీ కొరకు ప్రయత్నించిన, యాసమ్ విక్రమ్ రాజును డి సి ఈ బి అసిస్టెంట్ సెక్రటరీగా విధుల నుండి తొలగించి, పాఠశాల విధులకు పంపాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఇట్టి చర్యలను వెంటనే తీసుకోనట్లయితే ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను చేపట్టగలదని ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీలో భాగస్వామ్య సంఘాలైన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి ఎస్ యు టి ఎఫ్ )నుండి వాసుదేవ రెడ్డి, సమ్మయ్య, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డి.టి.ఎఫ్) నుండి చాప బాబు, గన్ రెడ్డి ఆది రెడ్డి, రేగా నరేంద్ర కుమార్, తెలంగాణ ప్రోగ్రెసివ్ ,రికగ్నైజ్డ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) నుండి పల్లె నాగరాజు, ఉప్పస్వామి, హట్కర్ సమ్మయ్య తది తరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ధారణతోనే ప్రాణాలకు రక్షణ

### పసర రెండవ ఎస్ ఐ ఎర్రయ్య.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారానే ప్రాణాలకు రక్షణ ఉంటుందనిపసర రెండవ ఎర్రయ్య అన్నారు. పసర 163 వ జాతీయ రహదారి పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారం ఉదయం 150 మంది ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రయ్య మాటా ్లడుతు, ప్రమాదాల సమయంలో తలకు గాయం కావ డంతోనే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నా యన్నారు. వాటిని నివారించాలంటే ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించడమే పరిష్కార మార్గమన్నారు. ద్విచక్ర వాహనదారులు తమ వెంట లైసెన్స్ ఇన్సూరెన్స్ తదితర పత్రాలను ద్విచక్ర వాహనదారులు వెంట ఉండాలని, లేనియెడల హెల్మెట్ వాహనదారులకు సంబంధించిన పత్రాలు లేకపోతే జరిమానా వేయడం జరుగుతుందని వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నరోత్తం రెడ్డి, అశోక్, సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.






## బైకు అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

బైకు అదుపు తప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో చోటు చేసుకుంది. జీవంతరావుపల్లి గ్రామానికి చెందిన చంద్రమోహన్ అనే వ్యక్తి పని నిమిత్తం మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి చంద్రమోహన్ కింద పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే 108



ద్వారా అంబులెన్స్ కి సమాచారం అందించి చంద్రమోహన్ ను ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. గతంలో ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి రోడ్డు మార్గం సరిగ్గా లేనందున గ్రామానికి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టగా నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుపై కంకర పోసి వదిలేశారు. దింతో కాంట్రాక్టర్ల నిరక్ష ్యంతో రోడ్డు పనులు ఆగిపోగా ఇటీవలే రోడ్డు దుస్థితిపై "వార్త" ముందుగానే హెచ్చరించింది. రోడ్డు అసంతృప్తి కారణంగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. రోడ్డు ఇలాగే ఉంటే ఇంకా ఎన్నో ప్రమాదాలు జరగవచ్చని, వాహనదారులు ప్రమాదానికి గురవుతారని స్థానికులు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## 20 లీటర్ల గుడుంబా పట్టివేత

*ప్రభాతవార్త ఏటూరు నాగారం:*




ఏటూరు నాగారం బస్టాండ్ లో విశ్వసనీయసమాచారం మేరకు ఏటూరు నాగారం ఎస్సై రాజకుమార్ తన సిబ్బందితో గురువారం సాయంత్రం తనిఖీలు చేయగా గోవిందరావుపేట మండలం రామ్ నగర్ తండా కు చెందిన అజ్మీర మోనిక వద్ద20 లీటర్ల గుడుంబాను పటు ్టకోవడం జరిగిందని ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబులు గోపి , హరీష్ లు పాల్గొన్నారు.

## తాడ్వాయిలో రాహుల్ గాంధి జన్మదిన వేడుకలు

**తాడ్వాయి ప్రభాతవార్త (జూన్ 19 )** ఏ ఐ సి సి ప్రదానకార్యదర్శి రాహుల్ గాంధిజన్మదిన వేడుకల్లో బాగంగా తాడ్వాయి మండలకేంద్రంలో రాహుల్ యువసేన ప్రత్యేక



సమావేశమయ్యారు. మొదటగా కేక్ కట్ చేసి హ్యాఫీబర్తుడే రాహుల్ గాంధి అంటూ నినాదాలుచేశారు. బొల్లునాగేంద్ర కుమార్ ఆద్వర్యంలో రాహుల్ గాంధిజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి నర్సింగాపురం, తాడ్వాయి, ఇందిరానగర్ పై తాడ్వాయి ఎస్సి కాలనీలకు చేందిన యువకులు హాజరై పెద్ద ఎత్తున మీఠాయిలు, పండ్లు పంపిణిచేశారు. అనంతరం బొల్లునాగేంద్ర కుమార్ మాట్లాడుతు దేశానికి దిక్సూసి ఎలాగొ రాహుల్ గాంది అంతె అవసరమన్నారు. నేహ్రూనుంచి మొదలుకుని రాజుల కుటుంబం మొక్కవోని ధైర్యంతొ దేశాన్ని తరతరాలుగా పరిపాలిస్తున్నారు పరిపాలన దక్షి తకలిగిన కుటుంబంగ రాహుల్ గాంధి సేవలను కొనయాడారు పేరు తెచ్చుకున్నారన్నారు ఇంధిరాగాంధి ప్రదానిగా దేశప్రజలకు సేవలందించారు ఆ బాటలోనే నడుస్తు దేశప్రజలకు తమ జీవితాలను అర్పించిన త్యాగాల కుటుంబం అన్నారు. ఆరోగ్య కేంద్రానికి వెల్లిరోగులకు పండ్లుపంపిణిచేశారు ఆశ్రమస్కూల్ పిల్లలకు సైతం పండ్లు పంపిణి చేశారు .ఈకార్య క్రమంలో బొల్లుశ్రీకాంత్ పోలెబోయిన జగదీష్, పిట్లలప్రశాంత్, మట్టుపెల్లినరేష్ తదితరులు

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లుపూర్తి

### - రేపటి అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియం నందు ఉదయం 7గంటలకు అంతర్జాతీయ యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని అన్నిశాఖల అధికారులు, సిబ్బంది తప్పక పాల్గొనాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి అలాగే చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమని, అట్టి యోగ ఆసనాలను ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారని, తప్పక అందరూ ప్రతీరోజు ఆచరించాలని సూచించారు. ప్రతిఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, స్కూళ్లలో, కాలేజీలలో ఇలా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తప్పకుండా జరపాలని కలెక్టర్ కోరారు. ఈ యోగా ఉత్సవానికి హాజరయ్యే విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగకి సౌకర్యవంతంగా ఉండే దుస్తులను (వైట్ కలర్ టీ షర్ట్, వైట్ కలర్ ప్యాంట్) ధరించి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.



## వసతిగృహాల్లో వందశాతం విద్యార్థుల నమోదు తప్పనిసరి

### - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త : వసతిగృహాల్లో వందశాతం విద్యార్థుల నమోదు తప్పనిసరిగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపుకలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ విద్యాసంస్థల ప్రగతిని సమీక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్, బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు లతో కలిసి అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ల ప్రత్యేక అధికారులు ప్రిన్సిపల్స్ తో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యను పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నందున విద్యార్థుల నమోదు వందశాతం తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విద్యార్థులందరికీ నోట్‌బుక్స్ టెక్స్ట్‌బుక్స్ యూనిఫార్మ్ అందినవా లేవా అని అడిగి తెలుసుకున్నారు. బస్సు సౌకర్యం కొరకు ప్రిన్సిపల్స్ ప్రపోసల్స్ అందించాలని తెలియజేశారు. పిల్లలు ఉపాధ్యాయులు సకాలంలో విద్యాసంస్థలకు చేరుకోవాలని అన్నారు. హాస్టల్ న్యూకామన్ డైట్ మెనూలో పెరిగిన రేట్ల కనుగుణంగా సమకూర్చాలన్నారు. వైద్యశాఖ అధికారులు ప్రతిహాస్టల్లో స్కూలును సందర్శించాలని సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ అధికారులు విద్యాసంస్థలలో ఉన్న ట్యాంకులను సందర్శించి పరిశుభ్ర పరుస్తూ రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తగుచర్యలు తీసుకుంటూ ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు.



# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : భూభారతిలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని సంబంధితఅధికారులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో భూభారతి జాతీయ కుటుంబలబ్ధి పథకం (ఎన్ఎఫ్‌బిఎస్) సన్న బియ్యం బిఎల్ఓలకు శిక్షణ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ (రెవెన్యూ)తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి క్రింద స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా వెళ్లాలన్నారు. ప్రతిఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని పొరపాట్లు చేయకూడదన్నారు. వాస్తవాలను పరిగణలోనికి తీసుకోవాలని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి



పరిశీలించాలన్నారు. సర్వేనెంబర్ మిస్ మ్యాచ్ అయితే నోటీసు ఇవ్వాలని సూచించారు. ప్రతీదరఖాస్తుకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ అవసరమని, అలాగే రికార్డ్‌లో ఆధారాలు లేనట్లయితే నోటీసు ఇచ్చి సంజాయిషీ ఇస్తూ పరిష్కరించాలన్నారు. సాదాబైనామా, అసైన్డ్ లాండ్‌లను దశలవారీగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో జాతీయ కుటుంబ లబ్ధి పథకానికి దరఖాస్తు చేసుకున్న వాటిని మండలాల వారీగా విభజించి పర్యవేక్షణ చేసి నివేదిక అందించాల న్నారు. సన్నబియ్యం పంపిణీ వేగవంతంగా చేపట్టేందుకు డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్‌వో లకు శిక్షణ ఇచ్చేందుకుగాను మండల స్థాయిలో అనువైన ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. అలాగే పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తుల పరిశీలన ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంతు నాయక్, జిల్లా సివిల్ సప్లై డిఎం హతిరామ్, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## 11ఏళ్ల మోడీ సుపరిపాలన దేశానికి శ్రీరామరక్ష

బయ్యారం, జూన్19, ప్రభాతవార్త: బీజేపీ బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన మోడీ 11ఏళ్ల పాలన సందర్భంగా గురువారం బయ్యారంలో సంకల్పసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ 11సంవత్సరాల పాలనలో ప్రపంచంలోనే అతిపెద్ద 4వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, కరోనాకాలం నుండి ఉచిత రేషన్‌బియ్యం దేశ ప్రజలకు ఇస్తుందని, ఇప్పుడు రానున్న వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడునెలల ఉచిత బియ్యాన్ని అందజేస్తుందన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లలో కేంద్రవాటా కూడా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ యావ సీతయ్య మాట్లాడుతూ రైతులకు ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద సంవత్సరానికి రూ.6వేలు అందిస్తున్నామన్నారు. దేశభద్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తూ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకోవడం ప్రధాని మోడీకే సాధ్యం అన్నారు. కాశ్మీర్ పహల్గామ్‌లో భారతీయ హిందువులను మతం పేరు అడిగి మరి చంపడాన్ని దేశంమొత్తం ముక్తకంఠంతో ఖండించిందని, ప్రధాన మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి వందలమంది ఉగ్రవాదులను మట్టుబెట్టారని దీంతో పాకిస్తాన్ మన దేశ సైనికులతో కాల్పుల విరమణకు సహకరించాలని ప్రాదేయపడిందని గుర్తుచేశారు. విమల్‌జైన్, సేతుపతి మురళి, మోకాళ్ల విశ్వేశ్వర్‌రావు, శివకృష్ణ, శ్రీనివాస్‌రావు, మంగమ్మ, రామారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పాలస్తీనా,గాజా,ఇరాన్‌లపై దాడులు ఆపాలి

మహబూబాబాద్ టౌన్, జూన్19, ప్రభాతవార్త: పాలస్తీనా, గాజా, ఇరాన్ ప్రజలపై అమెరికా ఇజ్రాయిల్‌తో సాగిస్తున్న దారుణ మారణకాండతో పట్టణాలు, నగరాలు, పరిశ్రమలపై, పంట క్షేత్రాలపై మిసైల్‌దాడులతో నేలమట్టం చేస్తున్నారని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి నాయకులు విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి ఆహారం లేక గాజాప్రాంతంలో వచ్చిన ఒకే ఒక్క ట్రక్కు దగ్గరికి ఆకలితో అలమటిస్తున్న ప్రజలు అక్కడకు వెళితే మిసైల్‌తో బాంబుదాడి చేసి వందలాది మంది ప్రజలను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో రాష్ట్ర, జిల్లావ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్య విస్తరణ ఆకాంక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, భిక్షపతి, దేవేందర్, నవీన్, వీరన్న, చంద్రమోహన్, పావయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇరాన్,పాలస్తీనాలపై యుద్ధాన్ని ఆపాలి

### -వామపక్ష పార్టీల డిమాండ్

మహబూబాబాద్ టౌన్, జూన్19, ప్రభాతవార్త:




గత 20రోజులుగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ నిరంతర బాంబు, వైమానిక దాడులను తక్షణమే ఆపాలని మహబూబాబాద్ వామపక్షపార్టీల నాయకులు గౌని ఐలయ్య, విజయసారథి, సాదుల శ్రీనివాస్, పాయం చంద్రన్నలు అన్నారు. గురువారం ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి ఇప్పటికే పాలస్తీనాలో 50వేల మంది మరణించారని విమర్శించారు. కనీసం ఆహారం అందించడానికి కూడా ఆటంకాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ అనుకూల విధానాలను విడనాడాలని, పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్‌సారథి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వెంకన్న, ఫాతిమా, లింగ్యానాయక్, చిరంజీవి, రాజన్న, రాజమౌళి, హేమనాయక్, ముస్తాఫా, రషీద్, లింగన్న, దేవేందర్, వెంకటేశ్వర్లు, బాబు, వీరభద్రం, మధు, రవి, పావయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న నీరు

### పట్టించుకోవడం లేదంటూ కార్యదర్శిపై ఆరోపణలు

నడికూడ, జులై 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని యాదవ కాలనీలో పైప్ లైన్ లీకేజీ కారణంగా నీరు వృధాగా పోతున్నాయని దానివల్ల సీసీ రోడ్డు పై ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇదేపరిస్థితి ఉందని చెబుతున్నారు. బాధ్యత వహించి చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ అధికారి పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ అధికారి దృష్టికి కూడ తీసుకెళ్లినట్టుగా వారు చెబుతున్నారు. అయినా సమస్య అలాగే ఉందని వారు వాపోతున్నారు. అక్కడ లీకేజీ కారణంగా నీరు కూడా కలుషితం అవుతున్నాయని అంటున్నారు. అంతే కాకుండా రోజు నీరు పారుతుండడంతో టూ వీలర్ వాహనదారులు అదుపుతప్పి కింద పడిపోయే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికైనా నీరు వృధా కాకుండా చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.



# అభివృద్ధి కమిటీ పేరుతో అక్రమాలు

**లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ పెద్దల ఇష్టరాజ్యం**

**మూడు పార్టీలు ఆరుగురు లీడర్ల పెత్తనం**

**ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు లాక్కుని బెదిరింపులు**

**కాదని వాదిస్తే ఎస్సి ఎస్టీల వారితో అరాచకాలు**

**పోలీసులను ఆశ్రయించినా దక్కని న్యాయం**

**మంత్రి పేరు బూచీగా**

**చూపిస్తున్న పెద్దమనుషులు**

*వరంగల్ జూన్ 19 ప్రభాతవార్త:*

రెండు దశాబ్దాలుగా ఎండనక, వాననక కారు చీకట్లో ఇదే జీవితం, ఇక్కడే నీడగా సాగిన పోరాటానికి ఫలితంగా వరంగల్ నాయుడు పంపు ప్రాంతంలో లెనిన్ నగర్ కాలనీ ఏర్పడింది. కమ్యూనిస్టుల సహకారంతో ఆశయాలు, ఆశలు చిగురించేలా ప్రభుత్వం పట్టాలు సంపాధించుకున్నాక ఇక కష్టాలు తీరాయని ఊపిరి పీల్చుకున్నారు. ఈ లోపే అభివృద్ధి కమిటీ పేరుతో వేధింపులు మొదలై హక్కు పత్రాలు ఉన్న సొంతింటి కల దూరం



అవుతుంది. అభివృద్ధి కమిటీ పేరుతో మూడు పార్టీలు ఆరుగురు లీడర్ల పెత్తనం కోసం అక్రమాలకు తెరలేపారు. గుడుసే బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఖిలా వరంగల్ మండలం 42వ డివిజన్ లెనిన్ నగర్ ప్రాంతంలో అభివృద్ధి కమిటీ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు 58 59 జీవో ప్రకారం పట్టాలు ప్రభుత్వం అందించింది. దానికి అనుగుణంగా కొందరు పక్కా ఇండ్ల నిర్మాణం చేసుకోగా మరికొందరు గుడిసెలు వేసుకున్నారు మిగతా వారు పూర్తి చేసుకోలేక పోయారు. ఈ క్రమంలో కొందరికి పట్టలు ఉన్నా స్థలం ఇవ్వకపోవడం మరోకొందరిని పట్టాలు ఉన్నా ఎస్సీ ఎస్టీ వాళ్ళను ఉసిగోలిపి తాళాలు పగల గొట్టి ఆక్రమించుకునేలా ప్రోత్స హిస్తున్నారు. అడిగిన కాడికి ఇస్తే ఒకే లేకుంటే ఇలాంటి అక్రమాలు చేస్తున్నారని వాపోతున్నారు. అభివృద్ధి కమిటీ పెత్తనం చేస్తున్న లీడర్లకే కుటుంబంలో మూడు పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్న పరిస్థితి ఉందన్నారు. బాధితులు పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు పార్టీల నాయకులు ఎక్కడ ఎవరు అవసరం అనుకుంటే అక్కడ ఆయా పార్టీ లీడర్లు ముందుంటారని చెబుతున్నారు. ఇటీవల స్థానిక మంత్రి పేరు చెప్పి అటు పోలీసులు ఇటు కాలనీ వాసులను బెదిరిస్తున్నారని తెలిపారు. అక్రమాలకు పాల్పడే లీడర్లపై పార్టీ అధిస్థానం స్థానిక ఎమ్మెల్యే మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## వరంగల్ వార్త

## ఎల్కతుర్తి కి ట్రీబుల్ ఐటీ కి సానుకూలం

**శనిగారపు రాజకుమార్ సీపీఐ మండల కార్యదర్శి**

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*



మండల కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ట్రిబుల్ ఐటీ సాంక్షన్ చేయడంలో భవిష్యత్తు తరాలకు అభివృద్ధి దశలో ఉంటుందని మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అనుకూలంగా ఉన్నాయని దానికి ట్రిపుల్ ఐటి కి సానుకూలంగా ఉందని సిపిఐ నాయకులు రాజ్ కుమార్ జిల్లా నాయకులు ఊట్కూరి రాములు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి సంకేతాలు పంపారు మండల కేంద్రంలో ప్రభుత్వానికి సంబంధించిన భూములు ట్రి బుల్ ఐటీ కి సాంకేతిక విద్యాలయానికి అనుకూలంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గం లో కరీంనగర్ వరంగల్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన మార్గ మధ్యలో ఉన్నందున విద్యార్థులకు సానుకూలంగా ఉంటుందని భవిష్యత్తు తరాల కోసం మండల కేంద్రానికి మంత్రి పొన్న ప్రభాకర్ సాంక్షన్ చేయడం అదృష్టంగా భావించవచ్చని ఈ సందర్భంగా వారు అన్నారు. మండల సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*



మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసి సంబరాలు చేసి వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపించేశారు అనంతరం బస్టాండ్ ఆవరణంలో పండ్లు పంపిణి చేసి బాణాసంచెలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్ సంతాజీ గోలి రాజేశ్వరరావు డాక్టర్ రమేష్ బాబు వీరమల్ల రంజిత్ రెడ్డి, తో పాటు ముప్పు మహేందర్, మాజీ వార్డు సభ్యులు అంబాల స్వామి,రావుల రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మణికిరణ్, మండ సుమన్, ఐలయ్య, శ్రీనివాస్, బాబు, కళ్యాణ్, ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మాభూములు ఇప్పించండి

## భూభారతిలో వెడు కుంట్టున్న భాదితులు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండలంలోని దామెర గ్రామంలో గురువారం రోజున భూ భారతి కార్యక్రమ్మానికి గ్రామానికి సంబంధించిన భూముల కోసం అధికారుల ముందు దరఖాస్తులు స్థానిక తాసిల్దార్ కు సమర్పించ గా భూ భారతిలో ఒడుదోడుకుల ఉన్న భూములు సరి చేస్తారని నమ్మకంతో వచ్చామని బాధితులు ఈ సందర్భంగా మీడియాతో వివరించారు ఈ సందర్భంగా స్థానిక తాసిల్దారు ను వివరణ అడగగా భూభారతిలో పలు భూ సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు దామెరలో నేటితో ముగియనున్న భూ భారతిని కొన్ని వేరే గ్రామాల నుండి దరఖాస్తులు రాగా వాటిని కూడా తీసుకున్నట్లు మొత్తం కలిపి 566,రాగ కేవలం దామేరకు సంబంధించిన భూమి దరఖాస్తులు 438 భూమి ఇష్యుకి సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు స్థానిక తాసిల్దార్ జగత్ సింగ్ అన్నారు వారితోపాటు ఆర్ఐ సదానందం జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ అసిస్టెంట్లు మొదలవారు ఉన్నారు.

## కార్యాలయాలు తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత

*నడికూడ, జులై 19,ప్రభాతవార్త:*



నడికూడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సి ఈ ఓ విద్యాలత నడికుడ మండల పరిషత్ కార్యాలయమును ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్వచ్ఛభారత్ మిషన్ కు సంబంధించిన కమ్యూనిటీ సోక్పిట్స్ ,కార్యాలయాలకు సంబంధించినవి, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ,రెండింటికి మరియు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఒకటి కి మార్కౌట్ చేయడం జరిగింది..కార్యాలయ ఉద్యోగులతో,ఈజీఎస్ ఉద్యోగులతో మాట్లాడారు. అలాగే జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజన తయారీని తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కు సంబంధించిన ఎస్టిమేటెడ్ రేట్స్ ఫ్లెక్సీ ని పరిశీలించారు.నడికుడ గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి తగు మెలకువలు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా పంచాయతీ కార్యదర్శినీ ఆదేశించినారు. ఈ కార్యక్రమం ల్ ఎంపీడీవో విమల , ఎంపీ ఓ రవి, ఎం ఈ ఓ , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*భీమదేవరపల్లి జూన్ 19 ప్రభాతవార్త:*



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో రాహుల్ జన్మదిన వేడుకలు మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించారు. గురువారం రోజున అంబేద్కర్ కూడలి వద్ద మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల మహిళా విభాగ అధ్యక్షురాలు చిదురాల స్వరూప హాజరై కేక్ కట్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జూడో యాత్రను చేపట్టి దేశ సమగ్రత కాపాడేందుకు మతకార్థం లేకుండా ఐక్యంగా ఉండేందుకు దేశవ్యాప్తంగా రాజకీయంలో కీలక పాత్ర కావాలని జూడో యాత్ర చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు బొక్కల స్రవంతి, ప్రధాన కార్యదర్శి సుహాసిని, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారదమహిళా కాంగ్రెస్ నేతలు అమల రెడ్డి స్నేహలత తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ఘనంగా రాహల్ గాంధీ**

**జన్మదిన వేడుకలు**

**యూత్ కాంగ్రెస్**

**అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరవి పరమేష్ ల



ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఎంజీఎం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేసి యువజన కాంగ్రెస్ నాయకులతో రక్తదానాన్ని చేయించిన నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోంత రంజిత్, యువజన కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి దిలీప్, చెన్నబోయిన సాయి శ్రావణ్ కుమార్, కోలుగురి కర్ణాకర్, జెట్టి ప్రశాంత్, జెట్టి రాజేంద్రప్రసాద్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-తన కుమారుడిని ప్రభుత్వపాఠశాలల్లో చేర్పించిన పాఠశాల హెచ్ఎం**

*జనగామ రూరల్, జూన్ 19 ప్రభాతవార్త :* విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ఈసందర్భంగా తన కుమారుడిని ప్రైవేటు పాఠశాలకు కాకుండా తన పాఠశాలలోనే చేర్పించి సమాజానికి మంచి సందేశం అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండకృష్ణ.... జనగామ మండలంలోని వసరమడ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులుగా బాధ్యతలు



నిర్వహిస్తున్న బండకృష్ణ అందరికీ ఆదర్శవంతంగా ఉండే విధంగా, ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తుండగా, తాను మాత్రం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం లేదు అనే భావన ప్రజలలో తొలగించడానికి ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్య అందజేయడం జరుగుతుంది అని సమాజానికి మంచి సందేశం అందించేలా తన కుమారుడు బండ గరుడస్కందను ఒకటో తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సూధగోని రాధిక, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ప్రధానోపాధ్యాయుడు బండకృష్ణకు అభినందనలు తెలియజేశారు.

# రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



*రఘునాథపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :* రాహుల్‌గాంధీ జన్మదినం వేడుకలు మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 130మంది విద్యార్థిని, విద్యార్థులకు సుమారు 9వేల విలువగల నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్‌చందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీనరేందర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బొల్లం అజయ్ మణికంఠ, కంచనపల్లి సొసైటీ చైర్మన్ అయిత జయరాములు, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, జిల్లా సీనియర్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, గుగులోత్ కొమురెల్లి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తోటకూరి రమేష్ యాదవ్, భాష్మీయ, పరిష సిద్దయ్య, కొయ్యాడ ప్రభాకర్, కొలిపాక మల్లేష్, ఖిపురుషోత్తం, జిల్లా యువజన నాయకులు లోనే శ్రవణ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం పాషా, గ్రామ పార్టీ అధ్యక్షులు కడారి రవి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ హరీష్ చీటకోయిల, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మున్నీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌కం మెయిన్స్‌పరీక్షకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త :* హనుమకొండ బి.సి. స్టడీ సర్కిల్ వారు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణకేంద్రం ద్వారా సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష-2026 ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి.రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వందమంది ప్రతిభావంతులైన విద్యర్థులను జూలై 12న నిర్వహించే అన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికచేయడం జరుగుతుందని, మరో 50 మంది అభ్యర్థులను గతంలో సివిల్ సర్వీసేస్ (ప్రీలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత పత్రాలతో నేరుగా టి.జి.బీ.సి.ఇ.ఎస్.డి.టి.సి. (టిజి బిసి స్టడి సర్కిల్) రోడ్ నంబర్ 8, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్-500059లో ఈనెల16నుంచి జూలై 08తేదీ లోగా దరఖాస్తు సమర్పించిన వారిని ఎంపిక చేయబడుతుందని, ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, బోర్డింగ్, రవాణా సౌకర్యం కోసం నెలకు రూ.5వేల స్టైఫండ్, రూ.5వేల బుక్‌ఫండ్ ఒక్కసారి మాత్రమే అందించబడుతుందన్నారు. గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించడం జరుగుతుం దన్నారు. వందమంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల ధరఖాస్తులు "డబ్లుడబ్లుడబ్ల్యు.టిజిబిసిస్టడీసర్కిల్.సిజిజి.జిఓవి.ఇన్" ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. ఈ క్రింది ఫోన్ నెంబర్లు ద్వారా (హైదరాబాద్) 040-29303130 / 040-24071178, లేదా సెల్. 7780359322, హనుమకొండ 0870-2571192 నంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**- జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*బచ్చన్నపేట, జూన్ 19 ప్రభాతవార్త :* రాష్ట్రంలోని కోటిమంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందుకనుగుణంగా మహిళాసంఘా సభ్యులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వివిధ యూనిట్‌లను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. బచ్చన్నపేట మండలంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రేణుక అనే ఎస్ హెచ్‌జి సభ్యురాలు రచన మహిళా సమైక్య ద్వారా రెండులక్షల ఋణం పొంది వనిత టీస్టాల్ ని ఏర్పాటు చేసుకున్నారు. దీనిని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా బ్యాంక్‌ల నుంచి రుణాలు అందేలా చేసి ఒక ప్రణాళికతో, మార్కెట్ డిమాండ్‌ను అనుసరించి సభ్యులు ఈ పథకాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతీమహిళ ఆర్థికంగా



బలపడాలని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిమాండ్‌కి తగ్గట్టుగా బిజినెస్‌ని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లోడి ఆర్డీఓ వసంత, మండల స్పెషల్ అధికారి రామారావు నాయక్, ఎంపీడీఓ మల్లికార్జున్, తహసీల్దార్ ఫణికిశోర్, ఎపిం నాగేశ్వరరావు, సిసిలు నర్సింహులు, విజయలక్ష్మీ, తిరుమల, సత్యనారాయణ, మహిళ సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు

*బచ్చన్నపేట, జూన్ 19 ప్రభాతవార్త :* దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బచ్చన్నపేట చౌరస్తాల జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశం ఆర్థిక మూలాలను దెబ్బతీసే శక్తులను ఎప్పటికప్పుడు పసిగడుతూ ఆర్థికంగా దేశం ఎదగాలన్న తపనతో ముందుకు సాగుతున్నటువంటి



యువ నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, మసూద్, వంచ వెంకట్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, ఆల్వాల ఎల్లయ్య,గిద్దెల రమేష్, మహాత్మచారి, డిడిగా రమేష్,కొక్కలకొండ బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## పెంచిన బస్‌పాస్ చార్జీలను తగ్గించాలి



*బచ్చన్నపేట, జూన్ 19 ప్రభాతవార్త :* రాష్ట్రంలోని విద్యార్థులకు పెంచిన బస్‌పాస్ చార్జీలను తగ్గించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టేషనులో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళికృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్‌పాస్ ఛార్జీలు పెంచడంవల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. అలాగే మండలకేంద్రంలో ఉన్న గ్రామాలకు బస్ సౌకర్యం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అఖిల్, సతీష్, సంజయ్, రాకేష్, రవి పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*నర్మెట, జూన్ 19 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజవైన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అధ్యక్షతన మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, మహిళా మండలశాఖ అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మీ, చెవుల పరుశరాములు, బైరగోని అంజయ్య, వంగ భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కళ్యాణ మురళి, బుర్రనరేష్, కుకట్ల చంద్రమౌళి, తీగుళ్ల భూపతిరెడ్డి, రామకృష్ణ, శివరాత్రి మహేష్, తిరుపతి, అంజయ్య, సత్యనారాయణ, పల్లె ప్రభుదాస్, పండ్ల బాల్‌నర్స్, గంగం సుధాకర్, కరుణాకర్, మూల చందర్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీచేసిన డీపీవో

*తరిగొప్పుల, జూన్ 19 ప్రభాతవార్త :*



పల్లెప్రగతి అనువర్తన తనిఖీలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యకలాపాలను జిల్లా పంచాయతీ అధికారి నాగపూరి స్వరూపరాణి శుక్రవారం తనిఖీ నిర్వహించారు. పల్లెప్రకృతి వనాన్ని సందర్శించిన అనంతరం, గ్రామ పంచాయతీ యొక్క రికార్డ్‌లు, ఆర్థిక లావాదేవీలు, త్రాగునీరు, పారిశుద్ధం, అభివృద్ధి కార్యకలాపాలను పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టరు పట్టిక సక్రమంగా నిర్వహించాలని, నూతనగృహాల అనుమతులు ఏ విధంగా ఇస్తున్నారని, అలాగే లేఅవుట్ వెంచర్లకు అనుమతులు తీసుకున్నారా, అనుమతికై ఎవరైనా దరఖాస్తు చేసుకున్నారా లేదా, ఎవరైనా అక్రమంగా వెంచర్లను వేస్తే నోటీసులు జారీచేసి తగుచర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని మందలించారు. వచ్చేది వర్షాకాలం కావున సీజనల్ వ్యాధుల సమస్యలు తలెత్తకుండా సానిటేషన్ సక్రమంగా నిర్వహించాలని, ఆయిల్‌బాల్స్, బ్లీచింగ్ పౌడర్‌స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని కార్యదర్శికి వివరించారు. కార్యక్రమంలో ఎంపిఓ మాలతీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అక్రమ పాలనకు కాలం చెల్లడం ఖాయం

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నెక్కొండ, జూన్ 19, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ అక్రమ పాలనకు కాలం చెల్లడం ఖాయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్ది మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను వేధిస్తున్నారని, పోలీసులను అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకుల పైన అక్రమ కేసులు, రౌడీ షీట్లు బనాయిస్తున్నారన్నారు. నెక్కొండ మండలంలోని పోలీస్ స్టేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులను సెటిల్మెంట్ అడ్డాగా మారిందన్నారు. నెక్కొండ మండలంలో అభివృద్ధి కన్నా అక్రమార్జన కోసమే కాంగ్రెస్ నాయకత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులను వదిలిపెట్టం. పోలీసులు అక్రమాలపైన వేదింపులపైన అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. నేను శాసన సభ్యునిగా నెక్కొండ మండలంలోని ప్రధాన వాగులపైన కోట్లాది రూపాయల నిధులతో బ్రిడ్జిలను చెక్ డ్యాములు, బీటీ రోడ్లను



మంజూరు చేశానన్నారు. బ్రిడ్జిలను బీటీ రోడ్లను చెక్‌డ్యాములను సీసీ రోడ్లను కమిషన్ల కోసం కాంగ్రెస్ నాయకులు అమ్ముకుంటున్నారు. నెక్కొండ మండలాన్ని అత్యధిక నిధులతో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. గతంలో గెలిచిన శాసన సభ్యులు, ప్రభుత్వాల కన్నా అత్యధిక నిధులు నెక్కొండకు నేనే తీసుకువచ్చానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండలంలోని మెజార్టీ స్థానాలలో గెలుస్తుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో గ్యారంటీలు 420 హామీలపైన నిలదీయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అన్నారు. రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు. రుణమాఫీ పూర్తిగా జరగలేదన్నారు. ప్రతి మహిళకు, వృద్ధులకు రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నెక్కొండ మండలం ముందు వరుసలో నిలిచిందన్నారు. గెలిచిన ఎమ్మెల్యేకు నెక్కొండ మండలం, గ్రామాల, తండాల అభివృద్ధిపైన విజన్‌లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగాని సూరయ్య, నియోజకవర్గ నాయకులు, కొమ్ము రమేష్‌యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ ఎంపిపి రమేష్, కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, తాటిపల్లి శివకుమార్, అబ్దుల్‌నబి, తోట సాంబయ్య, గుంటుక సోమయ్య, దొనికెల సారంగపాని, ఈదునూరి యాకయ్య, అన్నమనేని సంతోష్, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా, యూత్ కమిటీ బాధ్యులు, సోషల్‌మీడియా ఇంచార్జిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## అప్రమత్తంగా ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలి

**-జిల్లా వైద్యాధికారి డా.సాంబశివరావు**

*నెక్కొండ, జూన్ 19, (ప్రభాతవార్త)*



సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డా.సాంబశివరావు అన్నారు. అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి గురువారం సందర్శించారు. హాస్పిటల్‌లోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. కావలసిన మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య సేవలపై సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. రోజువారి పనులతో పాటు వైద్య ఆరోగ్యశాఖ అమలు చేసే ఇతర కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపట్టి వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. అంతకుముందు బుల్లికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.అఖిల్, సూపర్‌వైజర్ రమాదేవి, సిబ్బంది, సునీత, దివ్య, సుజాత, కరుణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*నెక్కొండ, జూన్ 19, (ప్రభాతవార్త)*



మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన మాంకాల కనకరత్నం ఇటీవల మరణించగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ ఎంపిపి జటోతు రమేష్‌నాయక్, మాజీ జడ్పిటిసి సరోజహరికిషన్‌నాయక్, సొసైటి మాజీ చైర్మన్ బండా సత్యనారాయణరెడ్డి, యాసం బాలకిషన్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవారి కష్టాలు తొలుగుతాయి

**-నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్**

*నెక్కొండ, జూన్ 19, (ప్రభాతవార్త)*



మండలంలోని బీసీ కాలనీలో మెరుగు స్వరూప ఐలయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి సొంత ఇంటి నిర్మాణం కలను నిజం చేస్తున్నది తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి దశలో ముందుకు పోతున్నదని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఈవో సదానందం, కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్‌యాదవ్, తాళ్లపల్లి భాస్కర్, ఎండి. అబ్దుల్ రెహమాన్, రాసమల్ల ఎల్లావారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*దుగ్గొండి, జూన్ 19, (ప్రభాతవార్త)*



మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు జాతీయ గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి కేక్‌ను కట్ చేశారు. పలువురికి కేక్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరిచే విధంగా చేయాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు జంగిలి రవి, లోనె శ్రీనివాస్, పెండ్లి వెంకటేశ్వర్లు, కోరె రాజేష్, ఎర్రల్ల కమలాకర్, కూరతోట సురేష్, కొలుగూరు సుమంత్, రమేష్, దిలిప్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత పరిరక్షణ పోలీసులు కృషి

*దుగ్గొండి, జూన్ 19, (ప్రభాతవార్త)*



శాంతి భద్రత పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్ అన్నారు. మండల కేంద్రం పోలిస్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ పోలీసులు పరిరక్షణకు, ప్రజా సేవలో అందుబాటులో ఉంటారన్నారు. చట్టానికి లోబడి నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజల కోసమే ప్రజల్లో భాగమై పనిచేస్తుందన్నారు. అత్యవసర సమయంలో మాత్రమే పోలీసు సేవల కోసం ఉపయోగించుకోవాలన్నారు. వంద డాయల్ అనేక మంది తమ ఇష్టరీతిలో అనవసరానికి వాడుకుంటూ పోలీసులను ఇబ్బంది పెట్టకూడదని సూచించారు. ఎవరికైతే వాస్తవంగా పోలీస్ సాయం అవసరం ఉందనే వారు మాత్రమే ఎమెర్జెన్సీ సేవలకు వంద డాయల్ చేసి వినియోగం చేసుకోవాలన్నారు. సివిల్ సమస్యలతో పాటు భూ సమస్యల వివాదాలలో పోలీసులు తలదూర్చవద్దని కోర్టులో గాని, గ్రామ పెద్దల సమక్షంలో సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. గ్రామంలో నిషేదిత గుట్కాల వ్యాపారులు విక్రయిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యసామాగ్రి పంపిణి

*నల్లబెల్లి, జూన్ 19, (ప్రభాతవార్త)*



మండలంలోని నారక్కపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నారక్కపేట ఏఈవో వినూష, ఏపీసీ చైర్మన్ హైమావతి, మాజీ చైర్మన్ సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, ఉపాధ్యాయులు కుమార్ వేణు, సౌందర్య, శ్రీలతలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నారక్కపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ కూడా ప్రారంభించబడిందని వారికి అందుబాటులో ఆట వస్తువులు, వారు కూర్చోడానికి ఫర్నిచర్ కూడా అందుబాటులో ఉంది. ఎల్‌కేజి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుంది. అలాగే కంప్యూటర్ విద్య కూడా అందించబడుతుందని కావున ప్రభుత్వ పాఠశాలలో చేర్చి మీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించవలసిందిగా కోరారు.

## రక్తదానం చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు

*చెన్నారావుపేట, జూన్ 19, (ప్రభాతవార్త)*



మండలంలోని మాధవనగర్ కాలనీకి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్‌కుమార్ గురువారం రక్తదానం చేశారు. కాంగ్రెస్ యువనేత యువనేత రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రావణ్‌కుమార్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. రక్తదానం మరొకరికి ప్రాణాధారమని ఎలాంటి సంకోచం అనుమానం లేకుండా యువకులు రక్తదానంలో పాల్గొనాలన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొరవి పరమేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొందిల్ల నరేష్, చెన్నారావుపేట, నెక్కొండ యూత్ అధ్యక్షులు బండి హరీష్, సింగం ప్రశాంత్, ములుకల మనీష్, రంజిత్, దాస్, దిలిప్‌జెట్టి, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్య పరిష్కారం

భూపాలపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ అదే శానుసారం,భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓ సీటు ప్రాజెక్ట్ నందు సింగరేణి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోరిసింగ్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి భూపాలపల్లి ఏరియా ఇంచార్జ్ కోల నాగేంద్ర బాబు( చంటి) ఆధ్వర్యంలొ సమస్యల పై సమావేశం లో జరిగింది . ఈ యొక్క చర్చలకు ముఖ్య అతిథి గా ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ , డిప్యూటీ జనరల్ సెక్రటరీ రత్నం సమ్మిరెడ్డి భూపాలపల్లి ఏరియా లోని కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులు తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు, కార్మికుల సమస్యలు వెంటనే యాజమాన్యం దృష్టి కి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం



అయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దేశంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటి సారిగా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులకు రూ. 5,000 ఇవ్వటం జరిగిందని అలాగే ఒక్క రూపాయి ప్రీమియం లేకుండా రూ. 40 లక్షల ప్రమాద బీమా వంటి పథకాలు ఉద్యోగులలో విశేషంగా ఆదరణ పొందినట్టు పేర్కొన్నారు. ఇవి సింగరేణి చరిత్రలోనే తొలి ప్రయోగాత్మక కార్యక్రమాలుగా నిలిచాయని తెలిపారు. అయితే, ఈ విభాగంలో దాదాపు 25 వేల మంది కార్మికులు ఉత్పత్తి, ఉత్పాదక మరియు ఇతర విభాగాలలో పనిచేస్తున్నారని, వారి వేతనాలను డైరెక్ట్ గా ప్రభుత్వం ఏ ఇచ్చేవిధంగా చూడాలని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారని రాజేందర్ కార్మికులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అండ్ అవుట్సోర్సింగ్ నాయకులు కుమారస్వామి, మేకల సతీష్ యాదవ్, గౌడ రమేష్ , రమణ రెడ్డి, భోగి రాజేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

## ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

భూపాలపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు స్కూలుకు సంబంధించి బస్సులు వ్యాన్లు పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడం జరుగుతుందని అలాగే బస్సు వ్యాన్ పార్కింగ్ ప్లేస్ లలో పెట్టకుండా రోడ్డుమీద పెడుతున్నారు. ప్రజానీకానికి ఇబ్బందులు జరుగుతున్నాయి. బస్సు వ్యాన్ల కండిషన్ ఫిట్నెస్ టాక్స్ పొల్యూషన్ డ్రైవర్ లైసెన్సులు అధిక స్పీడు నియంత్రణ గురించి తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆర్టిఏ ను కలిసి ముందుగా పేర్కొన్నటువంటి అంశాల మీద తనిఖీలు చేయాలని పిల్లల జాగ్రత్త కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.స్కూల్ బస్సు వ్యాన్ లలో సీటు పరిమితికి మించి పిల్లల్ని ఎక్కించరాదని విద్యార్థులకు దిగేటప్పుడు ఎక్కేటప్పుడు రోడ్డు దాటించడానికి ప్రతి బస్సులో ఒక వ్యక్తిని పెట్టి జాగ్రత్తగా పంపించాలని రవి పటేల్ కోరారు. ఎవరైతే స్కూలు యాజమాన్యాలు ఆర్టిఏ నిబంధనలను ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవి పటేల్ ఆర్టిఏ కు వినతి పత్రం అందజేశారు.

## ప్రాతినిధ్య సంఘంతో స్ట్రక్చర్ సమావేశం

భూపాలపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన కీలకమైన స్ట్రక్చర్ కమిటీ సమావేశం జరిగింది. ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో అన్ని విభాగాలు మరియు గనుల హెచ్ ఓ డి లు పాల్గొని, గత కమిటీలలో జరిగిన అంశాల పై మరియు వాటిపై తీసుకున్న నిర్ణయాల పై పురోగతిని సమీక్షి ంచి, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించారు.ఉత్పాదన, ఉత్పాదకత, భద్రతలను పెంచి భూపాలపల్లి ఏరియాను అగ్రస్థానంలో నిలపడంపై చర్చ దృష్టి సారించింది. యంత్రాల వినియోగ గంటలను ఆప్టిమైజ్ చేయడం ద్వారా ఉత్పాదన ఖర్చులను తగ్గించి లాభదాయకతను సాధించే వ్యూహాలు రూపొందాయి. ఈ లక్ష్యాల సాధనకు ఐ ఎన్ టి యు సి పూర్తి సహాయ సహకారాలను అందజేస్తుందని హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి, స్ట్రక్చర్ కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్, మొహమ్మద్ అలీమ్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి,జూన్ 19, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారి 55 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై కేకు కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎస్సార్ వెంట భూపాలపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మినీ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణం కేంద్రంలోనీ సుభాష్ కాలనీలో గల టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 400 లక్షల రూపాయలతో మినీ స్టేడియం నిర్మాణ పనులకు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి తో కలిసి గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఈ స్టేడియంను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ స్టేడియం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి మరియు సంబంధిత అధికారులకు సూచించారు. రాబోవు రోజుల్లో ఈ స్టేడియంకు సావిత్రి బాయ్ పూలే పేరు పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మిత్రులఆర్థిక సాయం

భూపాలపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో నీ సుభాష్ కాలనీకి చెందిన పులిగంటి రమేష్ గత వారం క్రితం గుండెపోటుతో కాలము గురువారం భూపాలపల్లి పట్టణానికి చెందిన పూర్వ పాఠశాల రాహుల్ విద్యానికేతన్ కు చెందిన తోటి మిత్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లట్ట రాజబాబు ,ఉపాధ్యాయులు లట్ట వెంకటేష్, మేడ వెంకటస్వామి. మృతుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిత్రులు మొదటి కుటుంబ సభ్యులకు రూ. 25 వేల తో పాటు 50 కిలోల బియ్యం ఇతర నిత్యవసర సరుకులు అందించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా మిత్రులు తెలిపారు మిత్రులు దుండ్రా.కుమార్ యాదవ్, గాదం రాజు, అల్లెపు సతీష్, చెక్క గోపి. నాస్ని కమలాకర్ ,. బి కొండ నరేందర్ , ఏలుగుల సురేష్ , బొల్లం నరేష్, పూల్యాల తిరుపతి, ఎలాకంటి విజయ్, కాలనీ వాసులు కొడపాక శంకర్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

భూపాలపల్లి రూరల్, జూన్ 19, ప్రభాతవార్త:



రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలువాలా కార్తీక్, జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ చాలామంది రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం లేక చాలా సందర్భాల్లో చనిపోయిన సంఘటన ఎన్నో ఉండడం జరిగిందని అలాంటివి జరగకుండా రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు భారతదేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రతి పేదవాడికీ అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ దేశంలో పేదరిక కుటుంబాలు లేకుండా చేస్తామని మహా పాదయాత్ర చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని రాష్ట్రంలో కామారెడ్డి బహిరంగ సభలో బీసీలకు అత్యధిక రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మాటకు కట్టుబడి తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించింది నాయకుడు రాహుల్ గాంధీని అంతేకాకుండా ఈ భారత దేశంలో అన్ని రాష్ట్రాలలో బీసీ కుల గణన జరగాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న క్రమంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తలవంచి దేశవ్యాప్తంగా కులగనను చేయడానికి ముందుకు వచ్చిందంటే అది రాహుల్ గాంధీ లాంటి మహోన్నతమైన వ్యక్తితోనే సాధ్యపడిందని రాబోయే రోజులలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేవరకు యువజన కాంగ్రెస్ నాయకులు కంకణం కట్టుకొని ఒక సైనికుడి లాగా పనిచేసి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి చేయడమే లక్ష ్యంగా యువజన కాంగ్రెస్ ముందుకు వెళుతుందని వారు మాట్లాడటం జరిగింది. యువజన కాంగ్రెస్ నాయకులు మట్టేవాడ సురేష్, ప్రసాద్ రాజు, రాహుల్,తరుణ్, ప్రేమ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో దుక్కిటేద్దులు మృతి

భూపాలపల్లి రూరల్, జూన్ 19, ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలం శ్యాంనగర్ లో విద్యుత్ ఘాతంతో ఇంచర్ల కోటయ్య కు చెందిన దూక్కీతెద్దులు, ఒక ఆవు, మరొక రైతు కౌటం కమలాకర్ కు చెందిన ఒక ఆవు తెగిపడి ఉన్న కరెంట్ వైర్లకు తాకి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాయ్. విటి విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తగిన న్యాయం చేయాలని గ్రామస్తులు తిరుపతిరావు, బాబురావు కోరారు.

## పేదల సంక్షేమమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

మరిపెడ,జూన్19,(ప్రభాతవార్త:



పేదల సంక్షేమమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని ఉల్లెపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దోజు వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని ఉల్లెపల్లి గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడం కోసం ఎన్ని అడ్డంకులు వచ్చినా ఒక్కొ ఇంటికి రూ.5లక్షలు వెచ్చించి నిర్మిస్తున్నామన్నారు. లబ్ధిదారులు సకాలంలో ఇళ్లు పూర్తిచేసి ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులందరికి ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుకర్, మురళి, నాగమ్మ, రాధ, వినోద, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి ఆర్థిక చేయూత

మరిపెడ,జూన్19,(ప్రభాతవార్త:



మరిపెడ మండలంలోని ఉల్లెపల్లి గ్రామానికి చెందిన చిదుముల వీరన్న అనారోగ్యంతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ మద్దోజు వెంకన్న, మద్దోజు మురళిలు పరామర్శించి వారి కుటుంబానికి 50కేజిల బియ్యం, రూ.2వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరైనా దాతలు ఉంటే మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. బంటు ఉప్పలయ్య, జానయ్య, వీరన్న, శ్రీను, లింగయ్య, ఎల్లయ్య, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం

బయ్యారం,జూన్19,(ప్రభాతవార్త:

బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్‌కై ప్రిన్సిపల్ నరేంద్ర రాజు, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ వార్డెన్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం మండలంలో కాంపెనింగ్ నిర్వహించారు. ఈ క్యాంపెనింగ్ కొరకు అధ్యాపకుల బృందం కొత్తపేట, గంధంపల్లి, సీతంపేట గ్రామాల్లో ఇటీవల పదొవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేవిధంగా అవగాహన కల్పించారు. ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలికలకు పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ ద్వారా ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్, కరుణ, బాబులాల్, రాజు, కుమారస్వామి, గిరి, స్నేహ, సదాశివుడు, సరిత, రాజేష్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## సివిల్స్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు ఉచిత శిక్షణ

మహబూబాబాద్ టౌన్,జూన్19,(ప్రభాతవార్త:

సివిల్ సర్వీస్ లాంగ్‌టర్మ్ కోచింగ్ పరీక్ష-2026కు 25జూలై-2025 నుండి 30ఏప్రిల్2026వరకు హైద్రాబాద్‌లోని బిసి స్టడీసర్కిల్,లక్ష్మినగర్‌లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎస్.లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ ఉచిత శిక్షణ 150మంది అభ్యర్థులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరిలో 100మందిని జూల్ 12న ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని మరో 50మందిని గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 16నుండి జూలై 8వ వరకు ధరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 040-29303130, సెల్:7780359322, హన్మకొండ -0870-2571192నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,(ప్రభాతవార్త:




జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని కంకరబోడ్ స్కూల్లో విద్యార్థులకు పెన్నులు, నోట్‌పుస్తకాలను ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరానికి గురైన ప్రభుత్వ టీచర్

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్19,(ప్రభాతవార్త:

గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో ప్రభుత్వ టీచర్ సైబర్ నేరానికి గురైన సంఘటన మహబూబాబాద్‌లో చోటుచేసుకుంది. మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి గురువారం తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 17న గుర్తుతెలియని వ్యక్తులు పట్టణానికి చెందిన ప్రభుత్వ టీచర్‌కు 9046421892నెంబర్ నుండి ఫోన్ చేసి డిఓటి డిపార్ట్‌మెంట్ నుండి మాట్లాడుతున్నామని చెప్పి మాట్లాడుతూ మీ ఆధార్‌కార్డును ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వాడుకొని సిమ్ నెంబర్లు తీసుకొని వాడుతున్నారన్నారు. కేసులు కూడా అయ్యాయని మీరు బెంగళూరు అశోక్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు ఫోన్‌చేసి వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకోవాలని చెప్పి మీ ఆధార్ నెంబర్‌పై ఏడు కేసులు నమోదు అయ్యాయని మీపై అరెస్ట్ వారెంట్ కూడా ఇష్యూ అయిందని తెలిపారు. మీ మీద కేసులు పోవాలంటే సుప్రింకోర్టు నుండి క్లియరెన్స్ సర్టిఫికెట్ కావాలని అందుకు కొంత ఖర్చు అవుతుందని మాయమాటలు చెప్పి అతని నుండి రూ.1,22,000/- ఫోన్‌పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారన్నారు. బాధిత టీచర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,జూన్19,(ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థలు, మున్సిపాలిటి ఎన్నికల దృష్ట్యా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు గురువారం టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మహేందర్‌రెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. పట్టణంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు. నేర చరిత్ర కలిగిన వారు మళ్లీ నేరంలో పాల్గొంటే వారిపై పీడియాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మహబూబాబాద్ వార్త



## మంచినీరు రావడంలేదని మహిళల నిరసన

బయ్యారం,జూన్19,(ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీ పరిధిలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ మంచినీరు రావడంలేదని స్థానికంగా గ్రామపంచాయతీ పరిధిలో సురక్షిత మంచినీరు పైప్‌లైన్ ద్వారా నీరు రాకపోవడంతో మహిళలు పెద్దఎత్తున రోడ్డెక్కి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ మంచినీరు రావడంలేదని ఎవరిని అడిగినా స్పందించడంలేదని పెద్ద ఎత్తున మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై, అధికారులు, ప్రజాప్రతినిధులపై మండిపడ్డారు. సంబందిత అధికారులు స్పందించి తక్షణమే మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించాలని వేడుకుంటున్నారు.

## అనుమతుల్లేని పాఠశాలలను మూసివేయాలి

మరిపెడ,జూన్19,(ప్రభాతవార్త:



ప్రభుత్వ అనుమతుల్లేని పాఠశాలలను తక్షణమే మూసివేసేలా చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహాశీల్దారుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు ఎం.ఆర్.పి కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, టై,బెల్టులు విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని అన్నారు. హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని, వార్డెన్‌లు స్థానికంగా ఉండేలా చూడాలన్నారు. నాగేష్, నరేష్, శ్రీను, ప్రణయ్, క్రాంతి, బస్వంత్, కిరణ్, సురేష్, సాయి, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదంలో వ్యక్తి దారుణ హత్య

**-జిల్లా ఆసుపత్రి ఎదుట బంధువుల ధర్నా**

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని సీరోలు మండలంలో భూవివాదంలో వ్యక్తి దారుణ హత్యకు గురైయ్యాడు. వివరాల్లోకి వెళితే సీరోలు మండలంలో వల్లపు కృష్ణ(43) అనే వ్యక్తిని అతని మారుతల్లి కుమారులు నరేష్, మహేష్‌లు భూతగాదాలో సొదరు కృష్ణను దారుణంగా హత్యచేశారు. దీంతో మృతుని బంధువులు మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఆసుపత్రి ఎదుట రోడ్డుపై బైటాయించి ధర్నాకు దిగారు. నిందితులను కఠినంగా శిక్షించి కృష్ణ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. నిందితుల పేరు మీద ఉన్న భూమిని మృతుని పిల్లల పేరుమీదకు మార్చాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మహబూబాబాద్ టౌన్ సిఐ మహేందర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పి ధర్నాను విరమింపజేశారు. ఆస్తి తగాదాలో నిండుప్రాణం బలైపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.



## నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి

### సిపిఎం ఆధ్వర్యంలో వంటావార్పు

తొర్రూరు జూన్ 19 ప్రభాతవార్త:



అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ అన్నారు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ గత రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతూ గురువారం దిశిలీ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమాన్ని స్థానిక అన్నారం చౌరస్తాలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ పట్టణంలోని దుబ్బ తండా సమీపంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదల కోసం 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి వాటిని పంపిణీ చేయకుండా పేదలను విస్మరించడం జరిగిందన్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇండ్లను తక్షణమే పంపిణీ చేయాలని గత రెండు రోజుల నుండి అర్హులైన నిరుపేదలతో కలిసి అమరవీరుల స్థూపం వద్ద మూడు రోజులపాటు సిపిఎం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి అన్నారం చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు....ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్మించి ఉన్న 280 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే పేదలకు పంపిణీ చేయాలని కోరుతూ లేని యెడల రాబోయే రోజుల్లో అర్హులైన నిరుపేదలతో కలిసి నిరసన కార్యక్రమాలను, ధర్నాలను,రాస్తారోకో లాంటి కార్యక్రమాలను దశలవారీగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండల నాయకులు స్థానిక మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సామెల్

తొర్రూరు జూన్ 19 ప్రభాతవార్త



తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ బావ సర్వి రమేష్ ఇటీవల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, సూర్యాపేట డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ స్రవంతి నరేష్ లు సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో రమేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,చెవిటి సధాకర్ యాదవ్,దేవరకొండ శ్రీనివాస్, చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి,ధర్మారపు మహేందర్, వెల్తూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 19



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,కాలేరు శివాజీ,గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,తుమ్మనపల్లి సతీష్,బానోత్ వీరన్న,బైరు శ్రీనివాస్,కొయ్యడి యాకాంతం,వల్లంల మురళి,ఇస్లావత్ చందు,సూర్య నాయక్, నాగేల్లి సుధీర్, బాలు,జటోత్ బాల్ కిషన్, మహేందర్, సందీప్,తిరుపతి రెడ్డి,యాదగిరి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నర్సింహులపేట,జూన్19.. ప్రభాతవార్త



నర్సింహులపేట మండల యాదవ సంఘం నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు.మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో మండల అధ్యక్షునిగా నర్సింహులపేట గ్రామానికి చెందిన భారీ రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యదర్శిగా మంచాల శ్రీశైలం, ఉపాధ్యకులుగా బాలే ఐలయ్య,జక్కుల శ్రీను,సహాయ కార్యదర్శులుగా బంతం రాములు,గజ్జె అర్వపల్లి, బొల్లి లింగమల్లు,కమిటీ సభ్యులుగా జక్కులయాకసాయిలు,పాంగోండ్ల యాకయ్య,మంచాల కొముర య్య, సూరబోయిన సతీష్,పాక ఐలయ్య,గంట రాములు, కుంభాల లింగయ్య,గౌరవ అధ్యక్షులుగా గాడిదుల సోమలింగం,రేఖ నర్స య్య, సలహాదారులుగా చందు మల్లయ్య,వెంకన్న,ఐలయ్యలను ఎన్నుకున్నారు. ఎన్నికైన రమేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం 'కల'యెనా

### -బిడ్డ చదవుకోసం తల్లిపడుతున్న కష్టం

### -వార్త కెమెరాకు చిక్కిన దృశ్యం

చిన్నగూడూరు,జూన్19,ప్రభాతవార్త:



చిన్నగూడూరు నుండి గుండంరాజుపల్లి వైపు వెళ్తుండగా హజారియా తండా వద్ద తన కుమార్తెను వరంగల్‌కు చదువు కోసం పంపించడానికి తల్లి పడుతున్న తపన 'వార్త' కెమెరాకు చిక్కింది. రాష్ట్రంలో మారుమూల తండాలకు రోడ్డులు నిర్మిస్తున్నామని చెబుతున్నా ప్రభుత్వాలు ఆలోచించాల్సిన దృశ్యం ఇది. ఒక పక్క రోడ్డు ఉంటే బస్సు ఉండని గ్రామాలెన్నో. తెలంగాణలో బస్సు సౌకర్యం లేక నడి ఎండలో తల్లి నేత్తిపైన ట్రాంకు పెట్టెతో తన బిడ్డ భుజాన పుస్తకాల బ్యాగు, చేతిలో బకెట్‌తో ఖాళీ నడకన నడుచుకుంటూ పట్టణానికి బయలుదేరి తన బిడ్డను ఒక మేధావిగా తీర్చిదిద్దాలని తల్లి తపన పడుతుండగా ఆ చిట్టితల్లి చేతులు తన తలరాతను మార్చుకునే ప్రయత్నంలో నడి ఎండలో రోడ్డుపై పాఠశాలకు వెళ్తున్న దృశ్యం చూస్తే ఆ తల్లికి బిడ్డను చదివించాలనే తపన, ఆ చదువుల తల్లికి చదువుకోవాలనే పట్టుదల చూస్తే అబ్బురపరిచింది. ఎన్నో గ్రామాల విద్యార్థులు, రోజువారి కూలీలు, వ్యాపారస్థులు నడక మార్గంలో ఏదైనా ప్రైవేట్ వాహనంలో గమ్యం చేరడం జరుగుతుంది. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, వ్యాపారస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మారుమూల గ్రామాల్లో ఆర్టీసీ సేవలను మెరుగుపర్చి కొత్త బస్సు సర్వీసులను నడుపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నర్సింహులపేట,జూన్19.. ప్రభాతవార్త



నర్సింహులపేట మండల యాదవ సంఘం నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో మండల అధ్యక్షునిగా నర్సింహులపేట గ్రామానికి చెందిన భారీ రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యదర్శిగా మంచాల శ్రీశైలం,ఉపాధ్యకులుగా బాలే ఐలయ్య,జక్కుల శ్రీను,సహాయ కార్యదర్శులుగా బంతం రాములు,గజ్జె అర్వపల్లి, బొల్లి లింగమల్లు,కమిటీ సభ్యులుగా జక్కులయాకసాయిలు,పాంగోండ్ల యాకయ్య,మంచాల కొమురయ్య, సూరబోయిన సతీష్,పాక ఐలయ్య,గంట రాములు, కుంభాల లింగయ్య,గౌరవ అధ్యక్షులుగా గాడిదుల సోమలింగం,రేఖ నర్స య్య, సలహాదారులుగా చందు మల్లయ్య,వెంకన్న,ఐలయ్యలను ఎన్నుకున్నారు.ఎన్నికైన రమేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# తొర్రూరు వార్త

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా.మురళీనాయక్

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ

నెల్లికుదురు,జూన్ 19, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని మహబాద్ ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.గురువారం మండలంలోని నైనాల, నల్లగుట్టతండ, జామతండా, కాచికల్ గ్రామాల్లోని మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా లబ్దిదారులు, స్దానిక నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీఠ వేస్తుందని దానిలో బాగంగానే నేడు రైతు భరోసా అందచేస్తున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్,గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులను అందచేస్తున్న ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అన్నారు. తహశీల్దార్ నరేష్,ఎంపివో పద్మ,డిసిసి ఉపాద్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి, జెల్ల వెంకటేష్,పట్నంశెట్టి నాగరాజు,యాక సాయిలు,పులి వెంకన్న, మద్ది రాజేష్,దేవేందర్‌రెడ్డిలతోపాటు అయా గ్రామాల నాయకులు ,కార్యకర్తలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

## జిపి పైపుల నీటి లీకేజితో నష్టం

నెల్లికుదురు,జూన్ 19, ప్రభాతవార్త



తాగునీటి కోసం గ్రామపంచాయతీవారు నా భూమినుండి వేసిన పైపుల నుండి నీరు లీకేజి అవుతుండటంతో నాకు పంటనష్టం కలుగుతుందని మండలంలోని కాచికల్ గ్రామానికి చెందిన రైతు మద్దెల ఉపేందర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ...తన వ్యవసాయ పోలం నుండి గ్రామానికి మంచినీరు అందించడానికి గ్రామపంచాయతీ పైపు లైన్ నిర్మాణం చేశారని,గత 2 సంవత్సరాలుగా పైప్‌లైన్ పోలం మద్యలో పగిలినీరు లీకేజి అవుతుండటంతో నంటనష్టం అవుతుందని,పోలం దిగపడ్తుండటంతో దున్నటానికి ట్రాక్టర్లు కూడరావడం లేదని పంచాయతీ కార్యదర్శికి తెలిపినా ప్రయోజనం లేదన్నారు.తక్షణమే సంబందిత అధికారులు స్పందించి పూర్తిస్దాయిలో మరమత్తులు చేయించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## కెజిబివిలో అద్యాపక పోస్టులకు ఆహ్వానం

నెల్లికుదురు,జూన్ 19, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపాదికన అతిధి అద్యాపకుల పోస్టుల భర్తికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రన్సిపాల్ ఇల్లందుల సుమలత తెలపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ... 2025..26 విద్యాసంవత్సరానికిగాను కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియేట్ కోర్సు ప్రారంభమైందని.ఇంటర్‌లోని అగ్రికల్చర్,క్రాఫ్ ప్రోడక్షన్ కోర్సు భోదించేందుగాను తాత్కాలిక ప్రాతిపాదికన అతిధి అద్యాపకుల పోస్టుల భర్తికి ఎమ్మెస్సీ అగ్రికల్చర్,ఎమ్మెస్సీ అగ్రోనమి కోర్సులు చేసిన మహిళా అభ్యర్దులు ధరఖాస్తులను ఈనెల 20,21 సాయిత్రం 5గంటలలోపు పాఠశాలలో అందచేయాలని సూచించారు.

## ప్రతిభ ప్రదర్శించి ప్రవేశం పొందాలి

కేసముద్రం, జూన్ 19, ప్రభాతవార్త

క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కొరకు నిర్వహిస్తున్న ఎంపిక ప్రక్రియలో తమ ప్రతిభను ప్రదర్శించి ఆ పాఠశాలల్లో అడ్మిషన్లు పొందాలని కేసముద్రం ఎమ్మీ్యట కాలె యాదగిరి కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ఆయన క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కొరకు నిర్వహిస్తున్న ఎంపిక క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపిక కొరకు ఫిజికల్ టెస్టులు తొమ్మిది విభాగాల్లో నిర్వహిస్తారన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈనెల 24న జిల్లాస్థాయిలో ఎంపికలు నిర్వహించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారన్నారు.



క్రీడాపాఠశాలల్లో అడ్మిషన్ల కొరకు నిర్వహించిన ఎంపిక పోటీల్లో మండలం నుండి 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజు, పిడిలు రాజేందర్, శంకర్, విజయచందర్, పద్మ, మధు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ ఎం ఎల్ టీ దరఖాస్తు చేసుకోండి

కొత్తగూడ జూన్ 19 ప్రభాత వార్త

మండలం లో ని పోలారం కేజీబీవీ నందు నూతనంగా ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుల్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించబడినవి. అందులో ఎం ఎల్ టీ కోర్స్ ని ప్రవేశ పెట్టారని ఎం ఈ వో గుమ్మడి లక్ష్మీ మ్మనారాయణ తెలిపారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎం ఎల్ టీ)బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ గా ఒక (1)వేకెన్సీ కొరకు మహబూబాబాద్ జిల్లా లో వున్నా మహిళా అభ్యర్థులు నుండి ధరఖాస్తులు కోరుచున్నాము.అర్హతలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో బయో కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ జెనెటిక్స్, ఎంబిబిఎస్, పిజిడి క్లినికల్ బయో కెమిస్ట్రీ, ఎండి పాథాలజీ, బిహెచ్ఎంఎస్ మొదలగు అర్హతలు. మహిళ అభ్యర్థులు మహబూబాబాద్ జిల్లా నుండి ఎవరైనా సరే కేజీబీ నర్సింహులపేట లో ఉన్న ఒక(1) వేకెన్సీ కి 21.06.2025 శనివారం సాయంత్రం నాలుగు గంటల లోపు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, పోలారంలో తమ దరఖాస్తులను అందజేయవలసిందిగా కోరారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి పరామర్శ

గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త



గూడూరు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా (ఎంపిడబ్ల్యు) విధులు నిర్వహిస్తున్న కొమ్ముల వెంకన్న (55) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. కాగా గురువారం ఉదయం ఆయన భౌతికకాయాన్ని సందర్శించిన పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం గ్రామపంచాయతీ నుండి రూ.10వేల మొత్తాని ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అశోక్‌లు ఈ సందర్భంగా వెంకన్న కుటుంబ సభ్యులకు అందజేసారు. అదేవిధంగా వెంకన్న మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు కూడా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థికసాయమందించారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీల నుండి తరలివచ్చిన సిబ్బంది కూడా వెంకన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# రైతుల ఖాతాలో 4 కోట్ల 78 లక్షలు జమ

కొత్తగూడ జూన్ 19 ప్రభాతవార్త

కొత్తగూడ మండల రైతులు వానాకాలం 20252026 సీజన్ సంబందించి కొత్తగూడ మండలంలో ఆర్ ఓ ఆర్ (రెవెన్యూ పట్టాలు) 2020 మంది రైతులకురూ. 1.43 కోట్ల రూపాయలు మరియు ఆర్ ఓ ఎఫ్ ఆర్ (అటవి హక్కు పత్రిలు) కలిగిన 3,533 మంది రైతులకు రూ.3.35 కోట్ల రూపాయలు, మొత్తం మండలంలోని 5,553 మంది రైతులకు గాను రూ.4.78 కోట్లు రూపాయలు రైతు భరోసా పథకం కింద నగదు బటిలీ దారా నేరుగ రైతుల ఖాతాలో జమ చేయడమైనదని బుధవారం మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ తెలిపారు.

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

కొత్తగూడ జూన్ 19 ప్రభాతవార్త



గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కోళ్ల శివ మాదిగ, ఇసంపల్లి అశోక్ మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7 తారీకు న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరగాలనే కార్యక్రమంలో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో గంగారం మరియు కొత్తగూడ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కోళ్ల శివ మాదిగ మరియు ఇసంపెల్లి అశోక్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమం 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31వ సంవత్సరంలోకి అడుగుపెడుతుండగా కొత్తగూడ,గంగారం మండలాలలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలని మన ఉద్యమ పటిమను అనేకులకు సాటి చెప్పాలని మొదటి నుండి ఉద్యమానికి సహకరించిన వారికి జెండా ఆవిష్కరణకు ఆహ్వానం పలకాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మిడతపెల్లి యాకయ్య మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బాల్య శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కొత్తగూడ మండల అధ్యక్షుడు చింత అనిల్ మాదిగ, మెట్టుపల్లి ఈశ్వరయ్య మాదిగ, గూడెల్లి రవి మాదిగ, మిడత పెల్లి మహేష్ మాదిగ, మచ్చ సాంబయ్య మాదిగ, బేడ బుడగ జంగం విభాగం నుండి పస్తం బిక్షం, పస్తం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ఆదేశాలతో పూర్వ స్థానంలోని అంగన్వాడి కేంద్రం ప్రారంభించిన కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ రెడ్డి

కొత్తగూడ జూన్ 19 ప్రభాత వార్త



మండలంలోని వేలుబెల్లి గ్రామంలోని జి పి ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్ వాడి సెంటర్ బిల్డింగ్ కు సొంత ఖర్చుతో నిర్మాణం చేపడితే, ఈ అంగన్వాడి సెంటర్ ను యుపిఎస్ స్కూల్ వద్దకు తరలించడంతో అంగన్వాడి పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఇన్స్పెక్షన్ కొచ్చిన కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ రెడ్డి కి విన్నవించుకోగా వెంటనే అంగన్వాడి సిడిపిఓ కు అంగన్వాడి సెంటర్ ను ఇక్కడే నడపాలని తెలియజేశారు. ఇదే విషయాన్ని వేలుబెల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి మ్మ సురేందర్, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య మంత్రి సీతక్క మండల కేంద్రం కు వచ్చినప్పుడు అంగన్వాడి సెంటర్ గోడును విన్నవించుకోగా మంత్రి సీతక్క వెంటనే స్పందించి అంగన్వాడి సిడిపిఓ కు అంగన్వాడి కేంద్రాన్ని పూర్వం వద్దనే నడపాలని ఆదేశించారు. సిడిపిఓ ఆదేశాల మేరకు సోమవారం కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించి పిల్లలకు బిస్కెట్లు, చాకిలెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిపిఎస్ ప్రధానోపాధ్యాయులు పీడబోయిన పావయ్య ,ఉపాధ్యాయులు మంచ సారయ్య, గొగ్గల సూర్యనారాయణ, రవి లు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ ను పూర్వ స్థానంలో నడిపేందుకు కృషిచేసిన మంత్రి సీతక్కకు, మండల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మండల పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన బడిబాట కార్యక్రమం

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 19:

రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి వాసంతి తెలిపారు. నేటి వరకు అన్ని తరగతులలో కలిపి 3228 విద్యార్థులు నూతనంగా ప్రవేశం పొందినట్టు తెలియచేసారు. దీనిలో కేవలం ఒకటవ తరగతి లోనే 1133 మంది విద్యార్థులు (ఇందులో ప్రైవేట్ పాఠశాలల నుండి 329 విద్యార్థులు) ప్రవేశం పొందారు. జిల్లాలోని స్థానిక సంస్థల, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వేసవిలోనే బడిబాట పట్టడం జరిగిందని తల్లి తండ్రుల, మహిళా సమాఖ్య సభ్యుల, అంగన్వాడీ ఉపాధ్యాయుల సహకారంతో బడిబాట నిర్వహించినట్టు తెలియచేశారు.

## ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కేసముద్రం, జూన్ 19, ప్రభాతవార్త

ఫీజ్ రియంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వాంకుడోతు తరుణ్‌నాయక్ డిమాండ్ చేసారు. విద్యార్థులను వారు చదువుకుంటున్న విద్యా సంస్థల వారు ఫీజుల కోసం ఒత్తిడి తెస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అనేకమంది విద్యార్థులు తమ చదువులను కొనసాగించలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కెటిఆర్ సేన ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడి నిర్వహిస్తామన్నారు.

## కార్మికుల ప్రయోజనాలు పట్టించుకోవడం లేదు

కేసముద్రం, జూన్ 19, ప్రభాతవార్త

ప్రతి యేటా అత్యధిక ఆదాయాన్ని సమకూర్చుకుంటూ ప్రధానమంత్రి ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో పని చేస్తున్న కార్మికుల ప్రయోజనాల గురించి మాత్రం పట్టించుకోవడం లేదని ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. కార్మికులకు ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన అమలు చేయడంలో మార్కెట్ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. బీమా ప్రీమియం చెల్లించడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్మికుల ప్రయోజనాల గురించి పట్టించుకోలేని విధంగా మార్కెట్ అధికారులు వ్యవహరించడం సరైందికాదన్నారు. అసంఘటిత రంగా కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. హక్కుల సాధన కొరకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు వేల్పుల వెంకన్న, గుగులోతు రాజు, సురేష్, సాలయ్య, వీరన్న, లక్ష్మణ్, వీరస్వామి, భాస్కర్, పుల్లన్న, మురళి పాల్గొన్నారు.



# భూసమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూసదస్సులు

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



బచ్చన్నపేట, జూన్ 19 ప్రభాతవార్త : ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న భూసమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తిన్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. సదస్సులో భాగంగా అదే గ్రామానికి చెందిన నూకల సాత్విక అనే మహిళా రైతు పాస్‌బుక్‌లో తప్పుగా తనపేరు స్వాతిక అనిపడడంతో ఈనాటి రెవెన్యూ సదస్సులో తన పేరు సవరణ కోసం దరఖాస్తు చేసుకుంది. వెంటనే తహసీల్దార్ స్పందించి. భూ భారతి పోర్టల్‌లో ఆమె పేరును సవరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికిశోర్, ఆర్ఐ వంశీకృష్ణ పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్మూలనకై సమగ్ర కృషి

## -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:




సికిల్‌సెల్ అనీమియా నిర్మూలనకు సమగ్ర కృషి చేస్తున్నామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. గురువారం వరల్డ్ సికిల్‌సెల్ డేను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ధర్తి, ఆబా, జన్ బాగీదరి అభ్యాన్ కాంసెయస్‌కు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 14జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని మహబూబాబాద్‌లో జూలై 3వరకు కొనసాగుతుందన్నారు. ఈ వ్యాది ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని, సుమారు 2.5లక్షల మంది పిల్లలు, వారి కుటుంబాలను రక్షించడం లక్ష్యమన్నారు. 17హైఫోకస్ రాష్ట్రాల్లో 278జిల్లాల్లో ఈ పథకం అమలవుతుందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 2,32,000మందికి సికిల్‌సెల్ అనీమియా పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఇది ఒక జన్యు సంబంధ రక్త వ్యాది అని, ఎర్రరక్తకణాలు సాధారణంగా గుండ్రటి ఆకారంలో ఉండగా ఈ వ్యాది గ్రస్తుల్లో కొడవలి ఆకారంలోకి మారి దీనివల్ల రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడి రక్తహీనతతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలుగుతాయని వివరించారు. ఈ లక్షణాలు చిన్న వయసులోనే బయటపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్‌కుమార్, వైద్యాధికారి మౌనిక, డిప్యూటి డెమో కె.ప్రసాద్, కె.వి రాజు, స్వామి, పుష్పలీల, లోక్య, మౌనిక, కిరణ్మయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న 'బడిబాట'

## -జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి



మహబూబాబాద్ టౌన్,జూన్19,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలోన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో నేటి వరకు 3616మంది విద్యార్థులు కొత్తగా పాఠశాలల్లో చేరారన్నారు. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాటశాలలపై విశ్లేషణ చేసి నూతన పరిష్కార మార్గాలను సూచించారు. కళాజాత బృందంతో డిపిఆర్‌వోలతో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి సోషల్ మీడియా ద్వారా తల్లిదండ్రుల్లో చైతన్యం నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. జిల్లాలో మూతబడిన స్కూల్స్‌ను తిరిగి ప్రారంభించుటకు మార్గనిర్దేశనం చేశామన్నారు. కొత్తగా ఏర్పాటైన మండలాల్లో స్కూల్ కాంప్లెక్స్ రికగ్నైజేషన్ గురించి చర్చించారు. జిల్లా విద్యాశాఖ సమర్ధవంతమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందన్నారు. ప్రతి పాఠశాల ప్రాంగాణం విద్యార్థులతో కళకళలాడేలా చేయడం మా సంకల్పమని, మూసివేసిన పాఠశాలలను తిరిగి పున:ప్రారంభించిన ఎంఈవోలను, స్కూల్‌కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులను అభినందించారు. ఎంఈవోలు, ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు బీసీ విద్యార్థులకు ఎలాంటి షరతులు లేకుండా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలనే ప్రధాన డిమాండ్‌తో జూన్ 21న హనుమకొండ ఏకశిలా పార్క్ నందు జరిగే బీసీల సత్యాగ్రహ దీక్షని విజయవంతం చేయాలని బీసీజాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు పిలుపునిచ్చారు. దార బోయిన సతీష్ అధ్యక్షతన సుబేదారి లో జరిగిన బీసీ నాయకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ ర్యాంకుతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి, పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం ద్వారా విదేశాలకి పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300నుండి రెండువేలకు పెంచాలి సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌లతో జరిగే బీసీల సత్యాగ్రహ దీక్ష కి జిల్లా వ్యాప్తంగా ఉన్న కుల సంఘాలు బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రజా సామాజిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ నాయకులు నూతనకంటి ఆనందం, డాక్టర్ పాలడుగుల సురేందర్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన కేయూ వీసీ


ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్ విద్యార్థుల సౌకర్యార్థం వివిధ వసతి గృహాలలో పరిశుభ్రమైన మంచినీటి సరఫరాలో భాగంగా కాంపస్ లోని కాలేజీ హాస్టల్ లో ఆర్.ఓ ప్లాంట్ యూనిట్స్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్‌లో ఆర్.ఓ ప్లాంట్ గంటకు 200లీటర్ల సామర్థ్యంతో మంచి నీటిని అందిస్తాయి అని, పద్మాక్షి మహిళా హాస్టల్ ఆర్.ఓ ప్లాంట్ గంటకు 500లీటర్ల సామర్థ్యంతో మంచి నీటిని అందిస్తాయి అని, సుబేదారిలోని న్యాయకళాశాల హాస్టల్‌లో ఆర్.ఓ ప్లాంట్ గంటకు 200లీటర్ల సామర్థ్యంతో మంచి నీటిని అందిస్తాయని తెలిపారు. ఈఆర్.ఓ.ప్లాంట్‌లను కాకతీయ విశ్వవిద్యాలయం, బాలవికాస్ సహాయంతో సంయక్తంగా ప్రారంభించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతోపాటు, బాలవికాస ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శౌరిరెడ్డి, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఆచార్య టి. సవితా జ్యోత్స్న, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, డాక్టర్ సుజాత, డాక్టర్ నరేందర్, బి.సి.ఎం. రాజు, పలువురు కేర్టేకర్ లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాల స్వయం కోఆర్డినేటర్‌గా నాగయ్య

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గణిత విభాగ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న డా.టి.నాగయ్యను కళాశాల ప్రిన్సిపల్ స్వయం కోఆర్డినేటర్‌గా నియమించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న స్వయం మరియు మూక్స్‌వేదికల ద్వారా వివిధ సర్టిఫికేట్ కోర్సులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వీటిని అందిపుచ్చుకుని జాతీయ స్థాయి సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. విద్యార్థులలో సాంకేతికతపై అవగాహన పెంచడానికి, సబ్జెక్టు పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా అభివృద్ధి చేసుకోవడానికి ఈ కోర్సులు ఎంతో ఉపయోగపడతాయని డాక్టర్ టి.నాగయ్య తెలిపారు. విద్యార్థులలో ఆన్లైన్ విద్యపై చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా వివిధ విశ్వవిద్యాలయాల నుండి అందుతున్న కోర్సులను ఎంచుకుని పరిశీలనాత్మకంగా చదవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బోధన, బోధనతర సిబ్బంది నాగయ్యను అభినందించారు.

# దూరవిద్యకేంద్రంలో అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :



2025-26 విద్యాసంవత్సరంలో కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్రములో పి.జి., డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికేట్, ఓరియంటేషన్ కోర్సుల ప్రవేశాల నోటిఫికేషన్ కు సంబందించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి.సురేష్‌లాల్‌తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఆన్లైన్‌లో దరఖాస్తులను జూన్ 20వ తేది నుంచి జూలై 31వ తేది వరకు సమర్పించవచ్చు అని అందులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూర విద్య కేంద్ర అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ ముంజుం, డాక్టర్ పద్మజ, డాక్టర్ మల్లేశ్వర్, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ జగన్, డాక్టర్ కొట్టే భాస్కర్ పాల్గొన్నారు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు అని ఆచార్య సురేష్ లాల్ వెల్లడించారు.

# ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ జిల్లాగౌరవ అద్యక్షులుగా బేతి వెంకటేశ్వర్లు

గార్ల, జూన్19 ప్రభాతవార్త: గత మూడు దశాబ్దాలుగా విద్య, వైద్య ఆరోగ్యం సామాజిక సేవారంగంలో రెండు తెలుగు రాష్ట్రాలలో అచంచలమైన సేవాకార్యక్రమాలు దిగ్విజయంగా చేస్తున్న ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ మహబూబాబాద్ జిల్లా గౌరవ అద్యక్షులుగా గార్లమండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, విశ్రాంత స్కూల్‌అసిస్టెంట్ ఉపాద్యాయులు బేతి వెంకటేశ్వర్లును నియమించినట్లు ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ గురువారం ఒక పత్రికా ప్రకటనలో పెర్కోన్నారు. సంస్థ జిల్లా గౌరవ అద్యక్షులుగా నియమితులైన వెంకటేశ్వర్లు పదవిలో మూడు సంవత్సరాల పాటు సంస్థ నియమ నిబంధనల మేరకు కొనసాగుతారని ఆయన తెలిపారు. నియామకం పట్ల పద్మశాలిసంఘం జిల్లా, మండల కుల బాంధవులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, ఉపాద్యాయులు, శ్రేయోభిలాషులు, విద్యావేత్తలు, ప్రముఖులు, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.